ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -280 | పేజీలు - 8 వెల - 03/- | ఆదివారం 25 జనవరి 2026



## 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### 27న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు

**న్యూఢిల్లీ,జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని పరభుత్వం ఈనెల 27న అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. పార్లమెంటు బ్జడెట్ సమావేశాలకు ముందు సంప్రదాయం ప్రకారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా 2లో...



# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

### : నగరిలో సీఎం చంద్రబాబు

**నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు**

**ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి**

**ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించామన్న ముఖ్యమంత్రి**

**గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ**



**నగరిజనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. మిగతా 2లో...

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



**ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి**

**యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ**

**వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి**

**జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక మిగతా 2లో...

## 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె


**వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్**

**ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం**

**9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్‌బీఏ సమ్మెకు పిలుపు**

## నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

### రంగంలోకి దిగిన ఇద్దరు కేంద్ర బృందం సభ్యులు



**హైదరాబాద్,జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల వివాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యుల సాంకేతిక కమిటీ సింగరేణి భవనానికి చేరుకుని విచారణను ప్రారంభించింది. సీఎస్ఆర్ నిధుల వినియోగం, టెండర్ నిబంధనలు వంటి అంశాలపై కేంద్ర బృందంమిగతా 2లో...

### నగరిలో చంద్రబాబు

## డబ్బా కొట్టుకున్నారు

**ఇక్కడ అభివృద్ధి పనులన్నీ వైసీపీ హయాంలోనే జరిగాయని రోజా వ్యాఖ్య**

**చంద్రబాబు అబద్ధాలు వినలేక ప్రజలు దూరంగా ఉన్నారని ఎద్దేవా**

**నగరిజనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** నగరి నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే పనితీరు పూర్తిగా శూన్యమని మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు చేశారు. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నగరిలో పర్యటించిన నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారుమిగతా 2లో...



## చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

**ఆ దిగా ప్రభుత్వం అడుగులు**

**స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**చిత్తూరు,జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** ఏడాది క్రితం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. దీనిని ప్రజలు ఆచరించేలా ఉద్యమంగా తీసుకుని వెళుతున్నామని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో ఆయన పర్యటించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగతా 2లో...



### నాంపల్లిలో భారీ

## అగ్నిప్రమాదం

### మంటల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు!

**ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు**

**రంగంలోకి ఎన్‌డీఆర్‌ఎఫ్, బాహుబలి క్రెయిన్, రోబో**

**సహాయక చర్యలో జీహెచ్‌ఎంసీ, హైడ్రా,**

**జలమండలి, మెడికల్, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది**

**16 ఫైరింజన్లు, 20 ట్యాంకర్ల వినియోగం**

**భారీ పోలీస్ బందోబస్తు**

**రాత్రి వరకూ అదుపులోకి వచ్చిన మంటలు**



**సుల్తాన్‌బజార్జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ నాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఫర్నీచర్ షోరూమ్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. లోపల ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు చిక్కుకున్నారు. మంటలు వ్యాపించడం.. పొగ కమ్ముకోవడం రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకంగా మారింది. మిగతా 2లో...



## శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

**రూ.700 కోట్లతోప్లంజ్ పూల్ పనులు**

**మరో రూ. 90 కోట్లతో మరమ్మతులు**

**అమరావతి, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు ప్రధాన జలవనరుగా ఉన్న శ్రీశైలం ప్రాజెక్టునుడ్యాం రిహాబిలిటేషన్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రామ్ (డ్రిప్-2) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదనను అమల్లోకి తీసుకు రావాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ)మిగతా 2లో...

## విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

**ప్రత్యేక ప్యాకేజీ ద్వారా ఆదుకున్న కేంద్రం**

**రోజ్‌గార్ మేళాలో మంత్రి శ్రీనివాస వర్మ**

**విశాఖపట్నం,జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** విశాఖపట్నం ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కేంద్రం పాలసీకి విరుద్ధంగా రాష్ట్ర ప్రజలు సెంటిమెంట్, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ఒడుదుడుకులు లేకుండా నడుస్తోందనే నమ్మకం తమకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్లాంట్‌పై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు స్టీల్ ప్లాంట్‌లో ఉన్న సీఐఎస్ఎఫ్ సిబ్బందిని తగ్గించామని ఆయన అన్నారు. సాగర్ మాల కన్వెన్షన్స్‌లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజ్‌గార్ మేళా కార్యక్రమం జరిగింది. మిగతా 2లో...



# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

(మొదటి పేజీ తరువాయి)
"గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు?రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల



సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు.ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు."మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# విశాఖ ఉక్కుపై కేంద్రం ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు సీఐఎస్ఎఫ్ ఐజీ శర్వాణన్, సీఐఎస్ఎఫ్ డీఐజీ డా.రాఘవేంద్ర కుమార్, పోర్టు సెక్రెటరీ రమణమూర్తి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం విభాగాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ
సందర్భంగా శ్రీనివాస్ వర్మ ప్రసంగిస్తూ.. రాబోయే మూడు నెలల్లో కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరగబోతున్నాయని ప్రస్తావించారు. పొత్తులపై అధినాయకత్వానిదే తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పుకొచ్చారు. ఫిబ్రవరి 4న ఉక్కుకార్యదర్శి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు వస్తున్నారని శ్రీనివాస వర్మ తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకం తమకుందని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు . మూడు రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం విజయం సాధిస్తుందని కాంక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత రాజకీయాల్లో సినీ గ్లామర్ వర్కౌట్ కావడం లేదన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బలమైన నాయకుడని.. ఏపీలో కలిసి పోటీ చేయడం వలన తమ కూటమి విజయం సాధించిందని తెలిపారు. దేశంలో ప్రధాని మోదీ పాలనపై విశ్వాసం ఉందని.. మోదీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. సినీ గ్లామర్‌కు మించిన స్టార్ ప్రధాని నరేంద్రమోదీ అని అభివర్ణించారు. భారత ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టాక.. ఉద్యోగాల భర్తీకి మిషన్ మోడ్‌లో ముందుకు వెళ్తున్నారని వెల్లడించారు. ఇప్పటివరకు 17 రోజ్‌గార్ మేళాలు నిర్వహించినట్లు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.

## కేవలం సినీ గ్రామర్‌తో విజయం సాధించలేరు

### రాజకీయాల్లో రాణించడానికి సత్తా ఉండాలి

సినిమా గ్లామర్‌తో మాత్రమే రాజకీయాల్లో విజయం సాధించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక, దేశంలో సినీ స్టార్లను మించిన స్టార్ ప్రధాని నరేంద్ర మోడీ అని శ్రీనివాస్ వర్మ వ్యాఖ్యానించారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తర్వాత సినిమా గ్లామర్‌ను మాత్రమే ఆధారంగా చేసుకుని రాజకీయాల్లో రాణించిన ఉదాహరణలు లేవని స్పష్టం చేశారు. అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను బలమైన ప్రజా నాయకుడిగా శ్రీనివాస్ వర్మ అభివర్ణించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యల కోసం పోరాడే నాయకత్వం ఆయనదని ప్రశంసించారు. కూటమిగా కలిసిపోటీ చేయడం వల్లే ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధ్యమైందని తెలిపారు. మోడీ నాయకత్వంలోనే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా బీజేపీ విజయాన్ని సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ పొత్తుల విషయంలో అగ్రనాయకత్వం చర్చించి తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మరోవైపు, విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరం సమీక్షలు నిర్వహిస్తోందన్నారు. స్టీల్ ఎలాంట్‌పై ఉన్న ఆర్థిక భారం తగ్గించేందుకే ఈ బలగాల ఉపసంహరణ జరిగిందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 4న ఉక్కు శాఖ కార్యదర్శి విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌ను సందర్శించనున్నారని, అక్కడి పరిస్థితులపై సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. స్టీల్ ఎ÷-లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ..

---------------

# నాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
లోపల ఉన్న వారి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమవుతోంది. మంటలను అదుపులోకి తెచ్చేందుకు రెస్క్యూ టీం శనివారం రాత్రి కూడా సహాయక చర్యలు కొనసాగించింది. రాత్రి 10 గంటల వరకు మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ కమ్ముకోవడంతో సిబ్బందికి లోపలికి వెళ్లడం ఇబ్బందిగా మారింది. అబిడ్స్ జీపీఓ నుంచి నాంపల్లి వెళ్లే దారిలో నాలుగు అంతస్తుల్లో సాయి విశ్వాస్ చాంబర్స్, ఫర్నీచర్ క్రిస్టల్, ఫర్నీచర్ కృసిల్, శుభ్ ఫర్నీచర్స్ పేర్లతో దుకాణాలున్నాయి. సెల్లార్‌ను గోదాంగా ఉపయోగిస్తున్నారు. గోదాంలో అట్టలు, చెక్కలతో చేసిన ఫర్నీచర్, ఫోమ్, థర్మకోల్, ప్లాస్టిక్‌తోపాటు ఇతర సామగ్రిని నిల్వ చేశారు. అయితే శనివారం మధ్యాహ్నం 12:30గంటల సమయంలో సెల్లార్ నుంచి పొగలు వచ్చాయి. అది ఎవరూ గుర్తించకపోవడంతోపాటు క్షణాల వ్యవధిలో భారీగా మంటలు వ్యాపించాయి.
దట్టమైన పొగ కమ్ముకోవడంతో ఆందోళనకు గురైన స్థానికులు, సమీప దుకాణాదారులు వెంటనే అబిడ్స్ పోలీసులతోపాటు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగు అంతస్తుల వరకు మంటలు వ్యాపించడంతో ఆ ప్రాంతం అంతా దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. సెల్లార్ అంతా ఫర్నీచర్ ఉండటంతో రెస్క్యూ ఆపరేషన్‌కు కష్టంగా మారింది. దాంతో బాహుబలి క్రెయిన్, జేసీబీతో ఫర్నీచర్ తొలగించారు. పై అంతస్తు వరకు బాహుబలి క్రెయిన్ సహాయంతో సుత్తెలతో అద్దాలను పగలగొట్టారు. ఇరుకైన గల్లిలో పెద్దఎత్తున మంటలు, దట్టమైన పొగ వ్యాపిచడంతో ఎన్‌డీఆర్ఎఫ్, సివిల్, ర్యాపిడ్ యాక్షన్ బృందాలను రంగంలోకి దించారు. సెల్లార్‌లో ఓ పక్క నీరు చేరడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది చిన్న బోట్ ద్వారా లోనికి వెళ్లాల్సి వచ్చింది. రోబోను సైతం లోనికి పంపించి కెమెరాల సహాయంతో సెల్లార్‌లోని పరిస్థితిని అంచనా



వేసేందుకు అధికారులు ప్రయత్నించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు 16 ఫైరింజన్లు ఉపయోగించారు. దాదాపు ఐదు వరకు అంబులెన్స్‌లు, వాటర్‌బోర్డు నుంచి 20 నీళ్ల ట్యాంకర్లను అందుబాటులో ఉంచారు.

పిల్లలను సురక్షితంగా కాపాడేందుకు..

దుకాణం యజమాని సంతోష్ కొన్నేండ్లుగా ఫర్నీచర్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అందులో వాచ్‌మెన్‌గా మాల్‌కు చెందిన యాదయ్య, లక్ష్మి దంతులుంటున్నారు. వారికి అఖిల్(7), ప్రణిత(11) సంతానం. అంతా కలిసి సెల్లార్‌లోనే నివాసముంటున్నారు. పిల్లలు స్థానిక స్కూల్‌లో చదువుతున్నారు. నాంపల్లి సుభాన్‌పూర్‌కు చెందిన మాహ్మద్ హుస్సేన్ ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు. శాస్త్రీపురానికి చెందిన సయ్యద్ ఆబీద్ కూడా శుభ్ ఫర్నీచర్స్ దుకాణంలో పనిచేస్తున్నాడు. అయితే ఉదయమే యాదయ్య, లక్ష్మి దంపతులు పిల్లలను సెల్లార్‌లో ఆడుకోవాలని చెప్పి బయటకు వెళ్లారు.
మధ్యాహ్నం సెల్లార్ నుంచి దట్టమైన పొగ వస్తుండటాన్ని గమనించిన సయ్యద్ ఆబీద్, మహ్మద్ హుస్సేన్, మేనేజర్ ఇంతియాజ్ పిల్లలను రక్షించేందుకు లోపలికి వెళ్లారు. అప్పటికే మంటలు, పొగ కమ్ముకోవడంతో వారు కూడా అందులో చిక్కుపోయారు. వారితో పాటు స్వీపర్‌గా పనిచేస్తున్న 60 ఏండ్ల వృద్ధురాలు సైతం సెల్లార్‌లో ఉండిపోయినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. బాహుబలి క్రెయిన్, జేసీబీల సహాయంతో భవనంలో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించింది. గాలి పీల్చుకోవడం ఇబ్బందిగా మారడంతో లోపల ఉన్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

పరిశీలించిన హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్

ప్రమాద సమయంలో నాలుగు అంతస్తుల భవనంలో మొత్తం ఆరుగురు వ్యక్తులు చిక్కుకున్నట్టు అనుమానిస్తున్నామని హైదరాబాద్ సిపీ వీసీ సజ్జనార్ తెలిపారు. విషయం తెలుసుకున్న సీపీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో కలిసి ప్రమాద తీవ్రతను పరిశీలించారు. దట్టమైన పొగ కమ్ముకోవడంతో అందులో ఉన్న వారు బయటకు రాలేకపోతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోనూ విచారిస్తామని తెలిపారు. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలకు పలు సూచనలు చేశారు. తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా వాహనాలను దారి మళ్లించామన్నారు. మంటలను అదుపు చేయడం చాలా కష్టంగా మారిందని ఫైర్ డీజీ విక్రమ్‌సింగ్ మాన్ తెలిపారు.
నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో స్టాక్‌ను నిల్వ చేశారన్నారు. లోపలికి వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు అడ్డంకులు ఏర్పడ్డాయన్నారు. మంటలు అదుపులోకి వచ్చినా దట్టమైన పొగ ఉండటం వల్ల సెల్లార్‌లోకి వెళ్లలేకపోతున్నామన్నారు. సెల్లార్‌లోకి వెళ్లేందుకు మరో రెండు గంటలు పట్టొచ్చని చెప్పారు. ఇప్పటికే సెల్లార్‌లోని ఫర్నీచర్ మొత్తాన్ని రెస్క్యూ టీమ్ ధ్వంసం చేసిందన్నారు. సంఘటన స్థలంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందనా, జాయింట్ సీపీ డేవిస్ జోయేల్, డీసీపీ, హైదరాబాద్ డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ ఏంహెచ్‌వో డాక్టర్ పద్మజాతోపాటు హైడ్రా, జీహెచ్ఎంసీ, జలమండలి, వైద్య, విద్యుత్‌శాఖ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

# 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

### వారానికి 5 రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్

### ప్రభుత్వ ఆమోదంలో జాప్యమే సమ్మెకు కారణం

### 9 సంఘాల ఐక్యవేదిక యూఎఫ్ బీఏ సమ్మెకు పిలుపు

**జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):**
వారానికి 5 రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రధాన బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ) ప్రకటించింది. ఈ సమ్మె కారణంగా ఆ రోజు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఎన్డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం, జనవరి 26 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు ఈ సమ్మె జరగనుంది.తొమ్మిది బ్యాంకు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యూఎఫ్ బీయూ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్-1947 ప్రకారం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), చీఫ్ లేబర్ కమిషనర్, ఆర్థిక సేవల విభాగానికి (డీఎఫ్ఎస్) సమ్మె నోటీసు పంపింది. బ్యాంకులకు అన్ని శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించి, 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని యూనియన్లు స్పష్టం చేశాయి.
ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని యూనియన్లు గుర్తుచేశాయి. 2023 డిసెంబర్ 7న ఐబీఏ, యూఎఫ్ బీయూ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సిఫార్సు జరిగింది.
అయితే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి తుది ఆమోదం లభించడంలో తొమ్మిది నెలలకు పైగా జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే తాము మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని యూఎఫ్ బీయూ తెలిపింది. పనిదినాలు తగ్గినా, మొత్తం పనిగంటలు తగ్గకుండా ఉండేందుకు రోజువారీ పనివేళలను 40 నిమిషాలు పెంచేందుకు కూడా యూనియన్లు అంగీకరించడం గమనార్హం.

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)
అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు.యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# నగరిలో చంద్రబాబు డబ్బా కొట్టుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)
నగరిలో కల్యాణమండపం, సబ్‌స్టేషన్, పాలిటెక్నిక్ కళాశాల, పార్కు, షాదీ మహల్ వంటి అభివృద్ధి పనులన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని రోజా తెలిపారు. పేదలకు ఇళ్ల మంజూరు సహా అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వమే అందించిందని చెప్పారు. "నగరిలో సీఎం చంద్రబాబు డబ్బా కొట్టుకోవడం తప్ప నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర, అరాచక ఆంధ్రగా మార్చేశారు" అంటూ రోజా మండిపడ్డారు. చంద్రబాబు నాలుగుసార్లు సీఎం అయినా నగరికి ఏమీ చేయలేదని, గాలి ముద్దుకృష్ణమ నాయుడు చేసిన అభివృద్ధి కూడా శూన్యమేనని విమర్శించారు.వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయలతో రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. పవర్‌లూమ్ కార్మికులకు జగన్ ఇచ్చిన సహాయాన్ని మించి, ఇంకెవరూ అంత సహాయం అందించలేదని అన్నారు. ఉచిత కరెంట్ ఇస్తామని జీవో ఇచ్చి చంద్రబాబు కార్మికులను మోసం చేశారని ఆరోపించారు. టెక్స్‌టైల్ పార్క్ విషయంలో కూడా మాట తప్పారని అన్నారు.నగరి ఆసుపత్రి పర్యటనకు సీఎం వెళ్లకపోవడం వెనుక అది జగన్ హయాంలో నిర్మించిందేనన్న భయమే కారణమని రోజా వ్యాఖ్యానించారు. ఏ అభివృద్ధి చేయని ఎమ్మెల్యే భాను ప్రకాశ్ ను కూడా బాగా పనిచేశారని పొగడడం విడ్డూరమని అన్నారు. చెరుకు రైతులు, మామిడి రైతులను చంద్రబాబు సర్వనాశనం చేశారని ఆరోపిస్తూ... నగరి ప్రజలు సీఎం అబద్ధాలు వినలేకనే దూరంగా ఉన్నారని రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)
జనవరి 27వ తేదీన పార్లమెంట్‌లోని మెయిన్ కమిటీ రూమ్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చేపట్టనున్న లెజిస్లేటివ్, ఇతర అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. జనవరి 28న ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. జనవరి 28తో ప్రారంభమయ్యే తొలి విడత బ్జడెట్ సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడత బ్జడెట్ సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారంనాడు కేంద్ర బ్జడెట్ 2026-27ను ఉభయసభల్లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెడతారు. సీతారామన్ వరుసగా ప్రవేశపెడుతున్న తొమ్మిదవ బ్జడెట్ ఇది. ఫిబ్రవరి 2 నుంచి 4వ తేదీ వరకూ రాష్ట్రపతి బ్జడెట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. దీనితో పాటు వికసిత్ భారత్ శిక్షా అధిష్టాన్ బిల్లు-2025, ది సెక్యూరిటీస్ మార్కెట్ కోడ్-2025, రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు-2024పై సభలో చర్చ ఉంటుంది. ఈ బిల్లులను తదుపరి పరిశీలన కోసం పార్లమెంటరీ స్థాయీ సంఘానికి లేదా సెలెక్ట్ కమిటీలకు పంపనున్నారు. కాగా, గత శీతాకాల సమావేశాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్(గ్రామీణ్) చట్టంపైనా పార్లమెంటులో చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చేసిన ఈ మార్పుపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించడంతో పాటు కొత్త చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ప్రచారం సాగిస్తోంది.

# చెత్త నుంచి కరెంట్ ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)
ఇది ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని.. మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. చెడు ఆలోచనలతో నేరస్థులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో చూశాం. స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. మార్చిలోపు కోటి 12 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తాం. చెత్త నుంచి కరెంట్ తయారు చేసే ప్రాజెక్టులు విశాఖ, గుంటూరులో వచ్చాయి. కర్నూలు, రాజమహేంద్రవరం, కడప, నెల్లూరులో వీటిని ఏర్పాటు చేస్తున్నాం. వారానికి ఒకసారి స్వచ్ఛ రథాలు వచ్చేలా చేస్తున్నాం. చెత్త తీసుకుని తిరిగి నిత్యావసర వస్తులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. 2018లోనే రాష్ట్రాన్ని ఓడిఎఫ్‌గా తయారు చేశాం. ఇప్పుడు ఓడిఎఫ్ ప్లస్ దిశగా వెళ్తున్నామని చంద్రబాబు అన్నారు.

# నైనీ బ్లాక్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)
ఆరా తీస్తోంది. సింగరేణి సీఎండీ కృష్ణ భాస్కర్ వద్ద ఈ బృందం వివరాలు
సేకరిస్తోంది. శుక్రవారం రాత్రి 7 గంటలపాటు విచారణ జరిపింది. నేడు మరోసారి విచారణ చేపట్టిన బృందం వచ్చే సోమవారం తన నివేదికను కేంద్రానికి సమర్పించనుంది. కాగా.. నైనీ బొగ్గు గని టెండర్ నోటిఫికేషన్‌లో సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధన సరికాదని, అక్రమాలకు దారి తీస్తుందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో టెండర్లను రద్దు చేయాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించిన విషయం తెలిసిందే. అలాగే నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లలో అవినీతి ఆరోపణలపై స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.. సమగ్ర విచారణకు సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందంతో కమిటీ ఏర్పాటైంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. ఈ బృందం సింగరేణిలో పర్యటించి.. నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి, ఆ నివేదికను మూడు రోజుల్లో అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

# శ్రీశైలం ప్రాజెక్టుకు డ్రిప్ నిధులు

(మొదటి పేజీ తరువాయి)
నిర్ణయించినట్టు తెలిసింది. గడిచినకొన్నేళ్ళుగా ఈ ప్రతిపాదన డ్యాం సెఫ్టీ రివ్యూ ప్యానల్ (డీడీఆర్పీ) వద్ద పెండింగ్లో ఉంది. రాష్ట్ర పునర్విభజన అనంతరం 31 ప్రాజెక్టులను డ్రిప్ లో చేర్చాలనిజలవనరుల శాఖ కేంద్రానికి నివేదికలు అందించింది.2022లో దేశంలోని అనేక ప్రాజెక్టులను డ్రిప్ -1లోచేర్చినా రాష్ట్రంలోని ప్రాజెక్టులకు చోటు దక్కలేదు.డ్రిప్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనులులేవని డీడీఆర్పీ వాటన్నిటినీ తిరస్కరించింది.శ్రీశైలంతో పాటు ధవళేశ్వరంను డ్రిప్ -2 లో చేర్చేవిషయంపై ఇపుడు కేంద్రం నుంచి సానుకూలతవ్యక్తమైనట్టు సమాచారం. ప్లంజ్ పూల్ను పూర్తిగాకాంక్రీట్తో పూడ్చాలని ఎప్పటినుంచో ప్రతిపాదనఉంది. డ్రిప్ నిధులతో ప్లంజ్ పూల్ పనులు చేపట్టేందుకరూ.700 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించినడీపీఆర్ సీడబ్ల్యూసీ పరిశీలనలో ఉంది. అంతేకాకుండా జలాశయం ఇతర మరమ్మతుల కోసంమరో రూ.90 కోట్ల అంచనా వ్యయ ప్రతిపాదనలుకూడా అమలుకు నోచుకోలేదు. శ్రీశైలంను డ్రిప్ -2లోచేర్చటంతో పాటు నిధులను కూడా విడుదలకు కూడాకేంద్రం ఆమోదం తెలపనున్నట్టు తెలిసింది.ప్రాజెక్టుల పటిష్టత, ఆధునికతల కోసం ప్రపంచబ్యాంక్ అందించే నిధులతో దేశవ్యాప్తంగా కేంద్రజలవనరుల మంత్రిత్వశాఖ డ్రిప్ పథకాన్ని అమలుచేస్తోంది. దేశవ్యాప్తంగాఎంపిక చేసిన డ్యాంలనుడ్రిప్-2లో చేర్చటంలోభాగంగా డ్యాం భద్రతా
కమిటీ రెండేళ్ల క్రితం ఏపీలోని శ్రీశైలం, ధవళేశ్వరంప్రాజెక్టులను క్షేత్రస్థాయిలోపరిశీలించింది. కమిటీ చైర్మన్ పాండ్యా నేతృత్వంలో డ్యాంలను పరిశీలించిన ఇంజనీరింగ్ నిపుణులు శ్రీశైలం ప్రాజెక్టు ఎదుర్కొంటున్న ప్రధానమైనసమస్య ప్లంజా పూల్ను పరిశీలించారు. ప్రాజెక్టునుడ్రిప్-2లో చేర్చటం దాదాపు ఖరారైనట్టేనని కేంద్రంనుంచి రాష్ట్ర ప్రభుత్వానికి సంకేతాలు వచ్చినా భద్రతాకమిటీ మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.ప్లంజ్ పూల్ను కాంక్రీట్తో కాకుండా ఇతరప్రత్యామ్నాయ సాంకేతిక మార్గాలను అనుసరించటం ద్వారా సమస్య పరిష్క రించవచ్చని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన భద్ర తా కమిటీ డ్రిప్ -2కోసం శ్రీశైలం ప్రాజెక్టును సిఫారసు చేయలేదు. దీంతోరూ.700 కోట్లతో చేపట్టే ప్లంజ్ పూల్ పనుల ప్రతిపాదన వెనక్కివెళ్ళింది. ఇపుడు శ్రీశైలంలో ప్లంజ్ పూల్సమస్య మరింత సంక్లిష్టంగా మారుతుం డటంతోడ్రిప్ -2 లో ప్రాజెక్టు చేర్చటం ద్వారా ప్రాజెక్ట్ ఎదుర్కొంటున్న మరమ్మతు సమస్యల న్నిటికీ పరిష్కారంలభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**శ్రీ సత్యసాయి సంక్షేమం, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** బాలికలను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుక్కపట్నం మండలంలో జాతీయ బాలిక దినోత్సవం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ప్రమీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలికలు అందరికీ జాతీయ బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలికల హక్కులు, విద్య, ఆరోగ్యం మరియు సాధికారత దిశగా ముందుకెళ్లాలని బాలికలందరినీ ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా లింగ వివక్షత వంటి సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం "బేటి బచావో బేటి పడావో" వంటి ప్రభుత్వ పథకాలతో పాటు సమాజంలో ఆడపిల్లల ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రమీల పిడి, ఐసిడిఎస్ మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న సామాజిక అసమానతలు తొలగించి వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, బాలికలు వారి కళలను, ఆశయాలను సహకారం చేసుకునేందుకు తల్లిదండ్రులుగా, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలియజేశారు అంతేకాకుండా జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా అధికారులు అందరితోనూ, విద్యార్థులతోనూ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బుక్కపట్నం, జయంతి సిడిపిఓ, బుక్కపట్నం సర్పంచ్ ఎంఈఓ బుక్కపట్నం, స్థానిక సచివాలయం ఉద్యోగులు మిషన్ వాత్సల్య సిబ్బంది మురళీధర్, ఆనంద్ స్కూల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా సిఈ కార్యాలయం భూమి పూజ

**పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**రూ.6.80 కోట్లతో నూతన భవన నిర్మాణం**

**జిల్లా రూపురేఖలు మారుతాన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం సంక్షేమం, జనవరి 24,( రిపబ్లిక్ న్యూస్ ):** హంద్రీనీవా అనే పథకానికి మొదట శ్రీకారం చుట్టింది టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అయితే.. దానిని పూర్తి చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలోని హెచ్చెల్సీ కాలనీలో హంద్రీనీవా ముఖ్య ఇంజనీర్ కార్యాలయానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమి పూజ నిర్వహించారు. రూ. 6.80 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న భవనానికి శనివారం ఆయన హంద్రీనీవా అధికారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

**ఎన్టీఆర్ హంద్రీనీవా పథకానికి శ్రీకారం చుట్టారు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఎస్.ఈ కార్యాలయం ఉండేదని సిఈ కార్యాలయం ఇప్పటివరకు లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఈ కార్యాలయం వచ్చిందన్నారు. ఇక్కడ కార్యాలయం రావడానికి సీఈ నాగరాజు శర్మ ఎంతో కృషి చేశారని అభినందించారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు సాగు, తాగునీరు అందించాలని ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీఆర్ హంద్రీనీవా పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీనిని పూర్తి చేస్తున్నారన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో అన్ని చెరువులు నింపుతూ కుప్పం వరకు నీరు తీసుకెళ్లారన్నారు. జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మారుస్తూ.. దేశంలోనే అగ్రగామిగా నిలిపారన్నారు. హంద్రీనీవా రాకతో జిల్లా రూపురేఖలు మారిపోయాయన్నారు. కేవలం అభివృద్ధి నినాదంతోనే తాము ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



# అధునాతన ఉచిత కంటి ఆపరేషన్లు

**ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలి**

**శ్రీ శ్రీ శ్రీ విజయానంద తీర్థ స్వామీజీ**

**శ్రీ సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో వైద్య శిబిరం**

**అనంతపురం ప్రతినిధి, జనవరి 24, ( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సేవ ద్వారానే దైవము అనుగ్రహం దొరుకుతుందని దత్త పీఠం శ్రీశ్రీశ్రీ విజయానంద తీర్థ స్వామీజీ పేర్కొన్నారు. సమాజంలో తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ తోడుగా ఉండాలని సూచించారు. దత్త పీఠం ఆధ్వర్యంలో రాష్ట్ర, దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆదేశాలతో ప్రతి ఒక్క ప్రాంతంలో విద్యా, వైద్య ఇతర రంగాల పట్ల శ్రద్ధ చూపుతున్నామన్నారు. శనివారం రాప్తాడు మండలంలోని జయలక్ష్మి పురంలో ఈనెల 28 నుంచి మూడు రోజులపాటు దత్త క్రియాయోగ కార్యక్రమం కేవలం 500 మందికి మాత్రమే క్రియాయోగ కార్యక్రమం శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు నిర్వహిస్తారని తెలిపారు. రాప్తాడు మండలంలో జయలక్ష్మి పురం లో ఉన్న క్షేత్రంలో శనివారం ఉదయం ఉచిత కంటి కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన స్వామీజీ ఆపరేషన్ చేసుకున్న ప్రజలకు ఆశీర్వదించారు.

**నిరుపేదలకు నిస్వార్థ సేవ అందించే లక్ష్యం**

ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీవిజయనంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు మండలం జయలక్ష్మీపురం (బొమ్మేపర్తి) గ్రామంలోని జయలక్ష్మీమాత ఆశ్రమంలో పూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ, పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీల దివ్య ఆశీస్సులతో నిరుపేదలకు నిస్వార్థ సేవ అందించే లక్ష్యంతో అధునాతన ఉచిత కంటి వైద్య శిబిరం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాల కోసమే ప్రత్యేకంగా నిర్మించిన జయలక్ష్మీపురం ఆశ్రమంలోని 'శ్రీ జయలక్ష్మి మాత ఉచిత వైద్యశాల అనే నూతన ఆసుపత్రి భవనంలో కంటి ఆపరేషన్ల శిబిరం జరుగుతోందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల పల్లె ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతోనే గణపతి సచ్చిదానంద స్వామీజీ భవనాన్ని ప్రత్యేకంగా నిర్మించడం జరిగిందని శ్రీశ్రీశ్రీ విజయానందతీర్థ స్వామీజీ అన్నారు. శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆదేశాల మేరకు ఎం.ఆర్.చంద్రశేఖర్ కృషితో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చెన్నై శంకర్ నేత్రాలయ, శంకర్ నేత్రాలయ యూఎస్ఏ, పుట్టపర్తికి చెందిన మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ సమన్వయంతో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. గతంలో 2023లో నిర్వహించిన శిబిరంలో సుమారు 1,100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, 230 మందికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు నిర్వహించామని అయితే అదే స్ఫూర్తితోనే ఇప్పుడు మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. జనవరి 16వ తేదీ నుంచి 25 వరకు జరుగుతున్న ప్రస్తుత శిబిరంలో ఇప్పటి వరకు 470 మందికి పైగా బయటి రోగులు పరీక్షలు నిర్వహించగా సుమారు 95 మంది రోగులకు క్యాటరాక్ట్ శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేయడం జరిగిందని స్వామీజీ అన్నారు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన మొబైల్ సర్జికల్ బస్సుల ద్వారా ఈ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. దీని వల్ల రోగులు అదే రోజున ఆపరేషన్ చేయించుకుని సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఎన్నో ఏళ్లుగా నిరంతరాయంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఈ ఆశ్రమంలో, ఈ పుణ్య కార్యక్రమ ముగింపు వేడుక అనంతరం దత్త భక్తులకు పూజ్య శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యక్ష దైవం శిరిడి సాయి సినిమా షిరిడి సాయిబాబా పాత్రధారి మచ్చ రామలింగారెడ్డి స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు జయలక్ష్మి పురం ట్రస్టు సభ్యులు శర్మ కాశీనాథ్ నాయుడు తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శ్రీ శ్రీ విజయానంద తీర్థస్వామీజీ ఈనెల 29వ తారీకు నుంచి నాలుగు రోజులపాటు అనంతపురం బొమ్మపర్తి జయలక్ష్మి పురం లో మళ్లీ పర్యటించనున్నారు. వివిధ కార్యక్రమాలు ప్రారంభోత్సవాల్లో శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ పాల్గొంటారు.





# స్వర్గీయ పరిటాల రవీంద్ర కి ఘన నివాళులర్పించిన టీడీపీ నాయకులు.



**గుత్తి జనవరి 24 : (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర అని తెలియజేశారు. సమాజ సమానత్వ సాధనే ఊపిరిగా జీవించి ఆఖరి శ్వాస విడిచే వరకు పేద ప్రజల కోసమే పోరాడిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని తెలియజేశారు.ఆయన మన మధ్యన లేకపోయినా ఆయనను స్మరించుకోవడం మాకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బద్రివలి,రాష్ట్ర నాయకుడు దిల్ కా శీనా,మండల అధ్యక్షుడు లక్ష్మీ రంగయ్య,పట్టణ అధ్యక్షుడు ఎం కె చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్ ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన,రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, బోర్వెల్ నాగరాజు, సుధాకర్ నాయుడు ఆర్ యస్ రాజా,మాజీ కౌన్సిలర్ సుంకన్న,వేణు,ఎస్ ఎం. బాషా, ఆయికట్టు చైర్మన్ కేశవ నాయుడు మాజీ సర్పంచ్ కృష్ణారావు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి , సర్పంచ్ భరత్ సురేంద్ర చౌదరి లాయర్ సోము, మాజీ సర్పంచ్ సుంకన్న కె.బి,రామకృష్ణ,ఎచ్.ఎం.రసూల్,కోనంకి కృష్ణ,జాఫరుల్లా,వలి,బండగేరి రవి,వెంకట్ ,ఈరన్న గౌడ్,దాదు,సూరి,ఖదీర్,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ యాదవ్, జంగాల సుంకన్న జిలాన్,మహిళా నాయకురాలు 16 వార్డ్ సరోజమ్మ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టు సామాజిక బాధ్యతతో మెలగాలి

## జర్నలిస్టుల సంక్షేమమే యూ జె ఎఫ్ లక్ష్యం

## యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 24)**

సమాజానికి దిశానిర్దేశం చేసే కీలక బాధ్యత జర్నలిస్టులదేనని, ప్రతి జర్నలిస్టు సామాజిక బాధ్యతతో మెలగాలని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యూ జె ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే యూ జె ఎఫ్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం ప్రథమ వార్షికోత్సవ సభను శనివారం కర్నూలు జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు యూ జె ఎఫ్ గౌరవాధ్యక్షులు పి. యూసఫ్ ఖాన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కర్నూలు జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు టి. మద్దులేటి, ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, హైకోర్టు సీనియర్ న్యాయవాది వై. జయరాజు, ఇంటిగ్రేటెడ్ మెడిసిన్‌హోమియో ప్రముఖ వైద్యులు డాక్టర్ అరుణ్ కుందవరం హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ వ్యవస్థ సరిగా పనిచేయకపోయినా దానిని సరిదిద్దే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. అయితే ప్రస్తుతం 90 శాతం మంది జర్నలిస్టుల జీవితం సంతోషకరంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పని ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

యూ జె ఎఫ్ ద్వారా జర్నలిస్టులకు, సమాజానికి మేలు చేకూరేలా కార్యక్రమాలు చేపట్టాలని, మెడికల్ క్యాంపులు, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం యూ జె ఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు యూ జె ఎఫ్ సభ్యులు స్థానిక కోట్ల ఘాట్ నుంచి జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమ ప్రారంభ ఉపన్యాసంలో యూ జె ఎఫ్ వ్యస్థాపక నాయకులు గిలిగిత్త. విజయ్ కుమార్ గత ఏడాది కాలంలో యూ జె ఎఫ్ నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో యూ జె ఎఫ్ నాయకులు చిన్న రామాంజనేయులు, ఎం. పరమేష్, రాజశేఖర్, మెట్రో మధు, వై.వి. రెడ్డి, వరప్రసాద్, లోకేష్, మధుసూదన్, వజ్ర రాజు, దామోదరం, సంజీవయ్య, యువతరం మధు, నాగేంద్రుడు, కరణ్, వారణాసి ప్రసాద్, రమేష్, కోడుమూరు లక్ష్మన్న, ఎమ్మిగనూరు వెంకటేష్, ఓర్వకల్లు చిన్న స్వాములు, ఉలిందకొండ జనార్ధన్, మల్లికార్జున, కిషోర్ కుమార్ తదితర జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నో ప్రశ్నలకు, పరిప్రశ్నలకు సమాధానాలు చెప్పిన పుస్తకా విష్కరణ సమావేశం



**నంద్యాల, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జాతీయ సాహిత్య పరిషత్, స్థానిక రామకృష్ణా డిగ్రీ కళాశాల మినీ ఆడిటోరియంలో శనివారం ఏర్పాటు చేసిన పుస్తకావిష్కరణ సమావేశంలో విభాగ్ సంఘ్ చాలక్ శ్రీ నీలకంఠేశ్వరయ్య తో పాటు, అతిథులు యోగాకాన్సస్ నెస్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుమ్మడి దామోదర్ కుమార్ రెడ్డి, రామకృష్ణా విద్యాసంస్థల అధినేత గడ్డం రామకృష్ణారెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్ ప్రముఖ్ డాక్టర్ కాదర్ బాద్ ఉదయ్ శంకర్, నగర సంఘ్ చాలక్ శ్రీ మహేశ్వర రెడ్డి వేదికను పంచుకున్నారు. సదరు సమావేశంలో జ్యేష్ట స్వయం సేవకులు, సాహితీ వేత్తలు, నగర్ ప్రముఖులు, పరివార క్షేత్రాల ప్రముఖులు పాల్గొన్నారు. అతిథులు పూజ అనంతరం డాక్టర్ మోహన్ భాగవత్ తో ముఖాముఖి, 100 సంఘ యాత్ర, నూతన దిగంతాలు అను పుస్తకాలను ఆవిష్కరించారు. తదుపరి వక్తలు ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ, శాస్త్ర సాంకేతిక, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ దృక్పథాన్ని, నేడు అనేక మాధ్యమాల్లో సంఘ్ పట్ల సమాచార మాధ్యమాల్లో వెళ్ళు వెత్తున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్ప గలిగితే స్థాయిలో ప్రతి స్వయం సేవక్ ఉండాలని. భారతమాత పునర్వైభవానికి అతి చేరువులో ఉన్న ప్రస్తుత సమయంలో సంఘ్ లక్ష్యాన్ని, ఆలోచనను ప్రతి మారుమూల గ్రామానికి ప్రతి ఇంటికి, ప్రతి భారతీయుడికి చేరువ చేయాల్సిన బాధ్యత మనందరిది అని తెలియ జేశారు. సంఘ్ సాహిత్యాన్ని విస్తృతంగా అధ్యయనం చేసి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలియ జేశారు. సదరు కార్యక్రమాన్ని జిల్లా ప్రచార ప్రముఖ్ రవికుమార్, నగర్ ప్రచార ప్రముఖ్ శ్రీ చింతల పల్లి వాసు ప్రచార విభాగ సభ్యులు నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది :కర్నూలు ఎంపీ




**కర్నూలు ప్రతినిధి జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. ఎంపీ తన సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాలలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.1 కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న నూతన సీ.సీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఆయన పరిశీలించారు..ఈ సందర్భంగా పనుల



వివరాలను అధికారులు, కాంట్రాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు.అనంతరం కర్నూల్ ఎంపీ నాగరాజు మాట్లాడుతూ పల్లెల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి సీ.ఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ ఏ.ఈ నాగరాజు, కాంట్రాక్టర్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆదోని జిల్లా చేసేవరకు వైయస్సార్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది





**చిప్పగిరి, జనవరి, 24,( రిపబ్లిక్ న్యూస్)**
ఆదోని జిల్లా చేసే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి తెలిపారు, ఈరోజు ఆలూరు నియోజకవర్గం ఆలూరు పట్టణంలో ఆదోని జిల్లా కావాలని జేఏసీ తలపెట్టిన బంద్ కు మద్దతూ తెలిపారు, ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూఆదోని ని జిల్లాను చేస్తేనే చుట్టూ పక్కన ఉన్న నాలుగు నియోజకవర్గలుకు ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పత్తికొండ



నియోజక వర్గాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు,ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ఆదోని అయితే దగ్గర అవుతుంది, కర్నూల్ కి 120 కిలోమీటర్లు అవుతుంది అన్నారు,ఆదోని జిల్లా చేయాలని మా నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డి గారికి దృష్టికి తీసుకొని పోతామని అన్నారు.ఆదోని జిల్లా చేయాలని జేఏసీ తలపెట్టిన బంద్ కు అన్ని వామపక్ష పార్టీలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .

## ఓర్వకల్లులోస్వర్ణాంధ్ర స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం






**ఓర్వకల్లు ప్రతినిధి, జనవరి 24,(రిపబ్లిక్ న్యూస్)**
స్వర్ణాంధ్ర స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించడం,కార్యాలయాలను శుభ్రపరచుకోవడము జరుగుచున్నది పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్, ఇనుము అల్యూమినియం లాంటి పొడి చెత్త లాంటి వ్యర్థాలు భూగర్భంలోకి వెళ్లి పర్యావరణానికి ఆటంకపరచుచున్నందున వాటిని ఎక్కడ పడవేయకుండా ఉండుటకు ప్రభుత్వము వస్తువు మార్పిడి పద్ధతిలో ఆయా కుటుంబాల వద్ద నిల్వ ఉన్న ప్లాస్టిక్, ఇనుము అల్యూమినియం తదితర పొడి చెత్తను సేకరించుటకు స్వచ్ఛ రథం లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా ఓర్వకల్లులో మండలంనకు కేటాయించిన స్వచ్ఛా రతాన్ని శనివారం రోజున మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఓర్వకల్లు ఎంపీడీవో నాగ అనసూయ ప్రారంభించడం జరిగినది. ఈ స్వచ్ఛరథం మండలంలోని ప్రతి గ్రామంలో షెడ్యూల్ మేరకు ఇంటింటికి పర్యటించి ఆయా కుటుంబాల వద్ద గల పొడిచెత్త వ్యర్థాలను తీసుకొని సమానమైన వస్తువులను అందజేసేదరు. ఇ ఓ ఆర్ డి శాంతయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామము ప్లాస్టిక్ రహిత గ్రామముగా నిలవాలని అందుకు అనుగుణంగా అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు సమన్వయంతోకలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు పాల్గొనడం జరిగినది

## జెడ్ వీరారెడ్డి 21 వర్ధంతి

**గుత్తి జనవరి 24( రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలోని దాసరి కాలనీ లో జెడ్ వీరారెడ్డి 21 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారుజెడ్ వీరారెడ్డి ఆశయాలు కొనసాగిస్తాం అని తెలిపారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెడ్ వీరారెడ్డి పేదల మనిషి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ జెడ్ వీరారెడ్డి ఆయన రైతులు పేద ప్రజల సమస్యల పైన పోరాటాలు చేసి పేద ప్రజలకు రైతులకు



అండగా నిలిచారు ఆయన ముందు తరానికి స్ఫూర్తిగా నీలచారు అని సిపిఎం నాయకులు ఆయన స్ఫూర్తితో ఆయన ఆశాలు కొనసాగిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున కార్యదర్శి రేణుక డివైఎఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక అధ్యక్షుడు చందు , నారాయణ స్వామి,మారి, మహేష్ నరసింహ మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శకునాల గ్రామంలోజాతీయ బాలికల అవగాహన కార్యక్రమం




**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్)**జాతీయ బాలికల దినోత్సవం 2026 అవగాహన కార్యక్రమంలో ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలో శనివారం గవర్నమెంట్ హైస్కూల్ నందు ×జణూ డిపార్టుమాంట్ వారు మరియు మహిళా పోలీస్ మరియు అంగన్వాడీ టీచర్లు బాలికల విద్య మరియు బాల్య వివాహల నిరోధ చట్టం గురించి వివరించారు మరియు బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు.

## ఓర్వకల్లుమండలంలో ని వివిధ గ్రామాలలో మౌలిక సదుపాయాలు వసతులు కల్పించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజునభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండల ఎంపీడీవో నాగ అనసూయ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రమేష్ మండల సహాయ కార్యదర్శి సుధాకర్లు సుగాలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం లోని ఉప్పలపాడు, గుట్టపాడు, గుడుంబాయితండా, శకునాల గ్రామం, ఎస్సీ కాలనీలో సైడ్ కాలువలు చెత్త ఎక్కడికి అక్కడే ఉండిపోవడం జరుగుతుంది, కావున పిల్లలకు పెద్దలకు దోమల కుట్టడం ఎక్కువగా ఉన్నవి మురికి కాలువలను శుభ్రం చేయాలని




ఎస్సీ మాదిగ కాలనీ లో శుభ్రం చేయాలని కాలనీవాసులు చెప్పడం జరిగింది, ఓర్వకల్లు,వివిధ గ్రామాల్లో అపరిశుభ్రత ఎక్కువగా ఉంది అయితే ఎన్నిసార్లు అధికారులకు అర్జీలు ఇచ్చిన అప్పుడుకప్పుడే పట్టించుకుంటారు. కానీ తర్వాత పట్టించుకోవడం లేదు. తక్షణమే అపరిశుభ్రతను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో ని కలవడం జరిగింది.అదేవిధంగా గుడుంబాయి తాండ లో తాగడానికి వాటర్ ట్యాంక్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు వెంటనే వాటర్ ట్యాంక్ ని కొట్టించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదే గ్రామంలో సైడ్ కాలువలు లేక రోడ్డుపైనే మురికి నీరు పార్తూ ఉంది తక్షణమే ఆ సమస్యను కూడా పరిష్కరించాలని అదేవిధంగా గుట్టపాడు గ్రామంలో వాటర్ ట్యాంకు ఉన్న కూడా వాటర్ ట్యాంక్ లోకి నీళ్లు రాక రెండు సంవత్సరాలు అయింది. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఓర్వకల్లుఎంపీడీవో నాగ అనసూయ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు వలి బాబు తదితరులు పాల్గొనడం జరిగింది

## విజేతలకు బహుమతులు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,





**ఓబులవారిపల్లి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం పెనగలూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా ముగిసిన వారాహి క్రికెట్ టోర్నమెంట్స్, మనీ లేవన్స్ సాతుపల్లి , మధు లేవన్స్ సింగనమల జట్ల మధ్య శనివారం జరిగిన ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో మనీ లెవన్స్ సాతుపల్లి జట్టు విజేతగా నిలవగ, రన్నరప్ గా మధు లేవన్స్ నిలవడం జరిగినది, విజేతలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి బహుమతులు అందజేశారు,అరవ శ్రీధర్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని,గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ యువతను సరైన దిశలో నడిపించే శక్తి క్రీడలకు ఉందని గ్రామాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల ఆరోగ్యం, ఐక్యత రెండూ బలపడతాయన్నారు ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన సభ్యులు యర్రంశెట్టి హరి బాబు రాయల్, కోడిదల సాయి కుమార్ మరియు ఆర్గనైజర్స్ గొబ్బూరు హరి, సచిన్,వెంకట్ లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ప్రోత్సహించారు.

## నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి యాప్ పై అవగాహన

### శక్తి యాప్ మహిళల భద్రత

**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్)**
ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వసంత కుమారి ఆధ్వర్యంలో చేపట్టిన శక్తియాప్ పై శనివారం ఓర్వకల్ మండలం నన్నూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ అవగాహనా కార్య క్రమంలో మహిళల భద్రత కోసం ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ నుండి హాజరైన ఇన్స్పెక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ
ఆపదలో ఉన్న బాలికలు, మహిళలు శక్తి వాట్సప్ నంబరుకు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న బాలికలను, మహిళలను ఆదుకుంటాయని చెప్పారు.
24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని శక్తి వాట్సప్ నంబర్ 79934 85111 ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్



పెట్టేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు విధిగా తమ మొబైల్ లో శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవాలని తెలిపారు. శక్తి టీమ్ అంటే మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బృందమని, ఈ బృందం మహిళలపై జరిగే నేరాలను అరికట్టడానికి, మహిళలకు అండగా నిలబడడానికి పని చేస్తుందని, దీనిలో భాగంగా శక్తి యాప్ మరియు శక్తి వాట్సాప్ నంబర్ ద్వారా మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.
ప్రధానోపాధ్యాయురా లు మాట్లాడుతూ, శక్తి టీమ్ యొక్క ప్రధాన లక్ష్యాలు గురించి మహిళల భద్రత గురించి,మహిళలపై జరిగే దాడులు, వేధింపులు మరియు ఇతర నేరాలను అరికట్టడం గురించి, త్వరిత గతిన స్పందనల గురించి మరియు ఫిర్యాదు అందిన వెంటనే శక్తి బృందం వేగంగా స్పందించి బాధితులకు సహాయం చేస్తుందని తెలియ జేశారు. మహిళలకు సంబంధించిన నేరాలపై సమాచారాన్ని సేకరించి, నిందితులను పట్టుకోవడానికి సహాయపడుతుందని,
మహిళలకు వారి హక్కులు, చట్టాలు మరియు భద్రతా చర్యల గురించి అవగాహన కల్పించడం
శక్తి టీమ్ యొక్క విధి అని పేర్కొన్నారు. లక్నోలో జరిగిన నేషనల్ జంబ్రోఏ(డైమండ్ జూబిలీ)కి హాజరైన భారత్ స్కౌట్స్ & గైడ్స్ టీంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, మద్దులేటి, రాజ శేఖర్, పెద్ద స్వామి, మెహ్తాబ్ హుస్సేన్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, అనిత, సుధారాణి, బోధనేతర సిబ్బంది తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

## విద్యార్థులు రూ.100 రుసుముతో ఎక్కడైనా దరఖాస్తు -జిల్లా సమన్వయ అధికారి జయలక్ష్మి ప్రకటన

**అనంతపురం ఎడ్యుకేషన్, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమన్వయ అధికారి జయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం, 6 వ తరగతి నుండి 9 వరకు ఉన్న ఖాళీ సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానం పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపబడుతున్న సాంఘిక సంక్షేమ గురుకులలో అనంతపురం, సత్యసాయి జిల్లాల అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు.

**విద్యార్థులు క్రింది జన్మించిన సంవత్సరాలను బట్టి అర్హులు**

ఎస్సీ, ఎస్టి 5వ తరగతి విద్యార్థులు 01.09.2013 నుండి 31.08.2017 మధ్య,బీసీ, ఇతరులు 01.09.2015 నుండి 31.08.2017 మధ్య, 6వ తరగతి ఎస్సీ, ఎస్టీలు 01.09.2012 నుండి 31.08.2016 మధ్య, బీసీ, ఇతరులు 01.09.2014 నుండి 31.08.2016 మధ్య, 7వ తరగతి ఎస్సీ ఎస్టీ లు 01.09.2011 నుండి 31.08.2015 మధ్య బీసీ ఇతరులు 01.09.2013 నుండి 31.09.2015 మధ్య, 8వ తరగతి ఎస్సీ ఎస్టీలు 01.09.2010 నుండి 31.08.2014 మధ్య, బీసీ ఇతరులు

01.09.2012 నుండి 31.08.2014 మధ్య,9వ తరగతి ఎస్సీ ఎస్టీలు 01.09.2009 నుండి 2013 మధ్య,బీసీ ఇతరులు 01.09.2011 నుండి 31.08.2013 మధ్య,10 వ తరగతి ఎస్సీ ఎస్టీలు 01.09.2008 నుండి 31.08.2012 మధ్య , బీసీ ఇతరులు 01.09.2010 నుండి 2012 మధ్య,

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎస్సీ ఎస్టీలు 01.09.2007 నుండి 2011 మధ్య, బీసీ ఇతరులు 01.09.2009 నుండి 2011 మధ్య జన్మించిన విద్యార్థులు అర్హులు. అర్హులైన విద్యార్థులు ఈనెల 20 నుండి ఫిబ్రవరి 19 లోపల 100 రూపాయల దరఖాస్తు రుసుముతో ఎక్కడైనా https://apbragcet.apcfss.in/ ద్వారా రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు.ఎస్సీ - 1 వారికి ప్రవేశం 5 శాతం,ఎస్సీ - 2 వారికి ప్రవేశం 32.5 శాతం,ఎస్సీ - 3 వారికి 37.5 శాతం,ఎస్టీ 6 శాతం,బీసీ సి 11 శాతం,బీసీ 5 శాతం, ఓసి వారికి 3 శాతం సీట్లు ప్రధాన కార్యాలయం ద్వారా ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రస్తుతానికి అమ్మాయిలకు సీట్లు ఖాళీగా లేవు. రూళ్ళ స్కూల్ నందు అబ్బాయిలకు మాత్రమే ఎస్సీ - 3 16, ఎస్టి- 2, ఓసి- 2 మాత్రమే ఉన్నాయని ఉమ్మడి జిల్లాల జిల్లా సమన్వయ అధికారి విజయలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రజా సేవకై వస్తున్న మీ ఆత్మీయ బంధు

## 6వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి.రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ .

**అందోల్ జనవరి 24 ( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో రసవత్తరంగా సాగుతున్న నువ్వా నేనా అంటూ 6వ వార్డ్ అభ్యర్థి దామోదర్ రాజనర్సిం ఆశీస్సులు తీసుకొని నేను ముందుకొస్తున్న అంటూ రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ బరిలో ఉన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి ప్రజలకు ముందుండి గెలిపించిన రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు .



ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న గ్రామ అభివృద్ధి అంటే మన 6వ వార్డ్ గ్రామ ప్రజలు ఇంతకుముందు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయాలని పనులు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆశీస్సులు తీసుకొని అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న అని రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ అన్నారు. వార్డ్ అభివృద్ధి చేయడానికి మంత్రి ఆశీస్సులు తీసుకొని మన వార్డ్ ప్రజలకు రావాల్సిన పథకాలు కానీ ఇందిరమ్మ ఇల్లు గాని ,డబుల్ బెడ్ రూమ్ కానీ ,ప్రతి ఒక్క ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు ముందుండి ప్రజల వద్దకు చేరేలా నేను చూస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు కాకుండా త్రిష దామోదర్ రాజనర్సింహ తీసుకొని ఆశీస్సులు తీసుకొని రాచకొండ జ్యోతి ప్రదీప్ గౌడ్ ప్రజాసేవకై మీ ముందు ఉంటానని ఆమె అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నగారా కాంగ్రెస్ వైఫల్యాలపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధ్వజం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24 ప్రజా రిపబ్లిక్ న్యూస్:** త్వరలో జరగనున్న నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి జోరు పెంచారు. నేడు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పర్యటించిన ఆమె, సామాన్య ప్రజలను, చిరు వ్యాపారులను కలుసుకుని వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆమె నిప్పులు చెరిగారు.అమలుకాని హామీలు.. ఆగిపోయిన అభివృద్ధిప్రచారంలో భాగంగా



ఒక పండ్ల వ్యాపారితో మాట్లాడుతున్న సమయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రస్తుత ప్రభుత్వ తీరును ఎండగట్టారు. "అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయింది. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్, నేడు సామాన్యుడిని విస్మరించింది" అని ఆమె విమర్శించారు.ప్రధాన విమర్శలు:స్తంభించిన అభివృద్ధి: గత ప్రభుత్వ హయాంలో నర్సాపూర్ మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి పనులు ప్రస్తుతం నిలిచిపోయాయని, నిధుల మళ్లింపుతో పట్టణం అధ్వానంగా తయారైందని ఆరోపించారు.చిరు వ్యాపారుల ఇబ్బందులు: పెరుగుతున్న ధరలతో సామాన్యుడు పండ్లు, కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొందని, చిరు వ్యాపారులకు ఇచ్చే రుణాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు.సంక్షేమ పథకాలకు కోత: బిఆర్ఎస్ ప్రభుత్వంలో అమలైన అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి పేదల పొట్ట కొడుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."నర్సాపూర్ పట్టణ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం. కాంగ్రెస్ నాయకుల మాటలు కోటలు దాటుతున్నా, క్షేత్రస్థాయిలో పనులు మాత్రం సున్నా. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయం."అని ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గులాబీ కండువాలు ధరించి 'జై తెలంగాణ' నినాదాలతో పట్టణం హోరెత్తింది. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి అశోక్ గౌడ్ తదితర బి.ఆర్.ఎస్ మండల.మరియు గ్రామ.నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు

# పెయ్యదూడల పెంపకం చేపట్టాలి:- డాక్టర్ మల్లన్న (ఏడి)

**నట్టల నివారణ మందులు తప్పనిసరిగా త్రాగించాలి:- డాక్టర్ వెంకటేశ్వర్లు (ఏడి)**

**టీకాలు తప్పనిసరిగా వేయించాలి:- డాక్టర్ భాస్కర్ (పశు వైద్యాధికారి)**

**శాస్త్రీయ పోషణతో పాడి పరిశ్రమ లాభసాటి:- డాక్టర్ అశోక్**

**నేటి దూడలే రేపటి పాడి పశువులు:- డాక్టర్ సాయిలీల**

**పాములపాడు జనవరి 24 రిపబ్లిక్ న్యూస్:-** రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా ఈ రోజు పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామంలో, లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ డైరెక్టర్ లు డాక్టర్ మల్లన్న మరియు వెలుగోడు డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.వారితోపాటు పాములపాడు పశువైద్యాధికారి డాక్టర్ భాస్కర్, మిట్టకందాల డాక్టర్ సాయిలీలా, దుద్యాల డాక్టర్ అశోక్,



పంచాయితీ కార్యదర్శి - అబ్దుల్ సలాం, టిడిపి నాయకులు - ఎన్.మద్దిలేటి, ఎంపీటీసీ లుఅర్జున్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, పశువైద్య సిబ్బంది :డి.కరిముల్లా, ఎస్.తిరుమలేష్ , కె.స్వాతి, ఆర్.చాందిని బాయి, పూజిత,శ్వేత మరియు గోపాల మిత్రలు ఎస్.మున్వర్ బాష, బి.వెంకటేశ్వర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

1వ బహుమతి డి.అంజనేయులు, 2వ బహుమతివిక్రమ్ కి, 3వ బహుమతి, పి.పురుషోత్తం రెడ్డి ల దూడలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.57 మంది రైతులకు ప్రోత్సాహక బహుమతులు, నట్టల నివారణ మందులు, మినరల్ బ్రిక్స్ అందించడం జరిగింది. 60 దూడలు, 4 సెక్స్ స్టార్టెడ్ సెమెన్ పెయ్యదూడలు రైతు సోదరులు తీసుకురావడం జరిగింది.ఈ కార్యక్రమం గ్రామంలో నిర్వహించడం పట్ల పాడి రైతులు, గ్రామ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న వనం లత వెంకటేశం

## 10 వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నారు

**మెదక్ జనవరి 24( రిపబ్లిక్ న్యూస్ )** మెదక్ జిల్లా కేంద్రమైనటువంటి మెదక్ ఎమ్మెల్యే యువ డైనమిక్ లీడర్ మైనంపల్లి రోహిత్ గారి ఆశీస్సులతో మెదక్ మున్సిపల్ పరిధిలో10వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వనం లతా వెంకటేశం బరిలో ఉంటున్నారనే విషయాన్ని ఇప్పటికే ఆది నాయకత్వానికి తెలియపరచడం జరిగింది అందులో భాగంగానే మెదక్ మున్సిపల్ పరిధిలో మేము పోటీ చేయబోతున్న వార్డులో ప్రతి ఒక్క ఇంటిని ప్రతి ఒక్క కార్యకర్తని కలుస్తూ ఎవరికి ఏం ప్రాబ్లమ్స్ ఉన్నాయో తెలుసుకుంటూ సాధ్యమైనంత వరకు చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించడంలో ముందుకు కొనసాగుతూ ఏవైనా పెద్ద సమస్యలు ఉంటే ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే గారి ఆశీస్సులతో ప్రతి సమస్యను



పరిష్కరించుకుందామని వార్డు సభ్యులతో మాట్లాడుతూ వారు కూడా సానుకూలంగా స్పందిస్తూ మాకు సేవ చేసే నాయకుడు కావాలి కానీ పదవి రాగానే విర్రవీగే



నాయకుడు వద్దని వాడు ప్రజలకు తెలియపరచడం జరుగుతుంది ఎందుకంటే ఎన్నికల సమయంలో ఎందరో వస్తూ ఉంటారు కానీ ఎన్నికలు అయిపోయిన తర్వాత గెలిచిన అభ్యర్థి దగ్గరకు రోజుల తరబడి తిరిగితే కూడా సమస్య పరిష్కారంగానివి ఎన్నో ఉన్నాయి కాబట్టి ఎన్నికల ముందు హామీలు ఇయ్యకుండా మనం గెలిచిన తర్వాత చేసే పని విధానంలో పనిని చూపియ్యాలని సంకల్పంతో మీ ముందుకు వస్తున్న వనం లతా వెంకటేశం ఆశీర్వదించండి కాలనీ వాసులు పెద్ద మనసు చేసుకొని ఒకసారి వారికి అవకాశం ఇచ్చి చూడండి కాలనీలో చెప్పడం వేరు చేయడం వేరు ఎన్నికల తర్వాత స్వతహాగా కాలనీవాసులకు చూపియడం తో పాటు వెనువెంటనే సమస్యల్ని పరిష్కరించడం కోసం మా శాయశక్తుల పూర్తిగా వాడు ప్రజల కోసమే అంకిత భవంగా పనిచేస్తామని వనం లతా వెంకటేశం అన్నారు

# కన్నుల పండుగగా గొబ్బెమ్మ దేవర





**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్** అన్నమయ్య జిల్లా, పుంగనూరు నియోజకవర్గం, చౌడేపల్లి మండలం, పందిలపల్లి పంచాయతీలోని నడుమూరు గ్రామస్తులచే పూర్వీకుల నుంచి ఆనవాయితీగా వస్తున్న గొబ్బెమ్మ దేవరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ దేవరను సంక్రాంతి మరసటి రోజు చేస్తారు. గౌరీదేవికి పూజలు చేసి, పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. రంగులు వేసుకుంటూ, అమ్మవారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల వైస్ ఎంపీపీ ఆర్. సుధాకర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపూర్ణంగా బంద్ ను బహిష్కరించిన ఎమ్మిగనూరు ప్రజలు

## ఎమ్మిగనూరు జిల్లాకే జై కొట్టిన ఎమ్మిగనూరు ప్రజలు - ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు కళ్ళు తెరవాలి ఎమ్మిగనూరు జిల్లా ప్రకటించాలి

**ఎమ్మిగనూరు, జనవరి, 24,(రిపబ్లిక్ న్యూస్):** ఆదోని జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో 24 వ తారీకు శనివారం రోజు ప్రకటించిన బంద్ను ఎమ్మిగనూరు ప్రజలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా తిరస్కరించడంతో ఎమ్మిగనూరు జిల్లా కి సంపూర్ణ మద్దతుని తెలియజేశారు. ఊహించని పరిణామంగా బందును తిరస్కరించి ప్రజాభిప్రాయాన్ని మెజారిటీగా ఎమ్మిగనూరుకి తెలియజేయడం అంటే ఎమ్మిగనూరు అభివృద్ధి నీ కోరుకోవటమేనని జేఏసీ నాయకులు తెలిపారు. ఐదు నియోజకవర్గాలలో కంటే ఎమ్మిగనూరులో భౌగోళిక మౌలిక వనరులు అత్యధికంగా ఉండడం ప్రభుత్వానికి ఆర్థిక భారాన్ని




తగ్గించే నియోజకవర్గ ఎమ్మిగనూరు అని రాజకీయ పరంగా చూసుకున్న చరిత్ర గలది ఎమ్మిగనూరు అని జేఏసీ నాయకులు తెలిపారు. మతసామరస్యానికి ప్రత్యేక శాంతికి నిలయం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం ఇప్పటికే నిర్మితమైనటువంటి పాత భవనాలు అన్నీ కూడా ఎమ్మిగనూరు జిల్లాకి కలిసి రావడం ప్రజలు ఎమ్మిగనూరు జిల్లాకే ఐదు నియోజకవర్గాల నుండి సంపూర్ణ మద్దతు తెలపడం హర్షించదగ్గ విషయమని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ బంధు వ్యతిరేకతతోనైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరవాలని ఎమ్మిగనూరు జిల్లా అని ప్రకటించి ఐదు నియోజకవర్గాల అభివృద్ధిని తక్షణమే చేపట్టాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య రాజోలప్ప కేటయ్య రాము నాని బతుకమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్** బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత అన్నారు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్ల ఉన్నత పాఠశాలలో బాలికలకు చట్టాలు బాల్యవివాహాలు వంటి వాటిపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సుజాత ప్రసంగిస్తూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు సంభవిస్తాయన్నారు. ముఖ్యంగా మహిళలు అన్ని విధాల నష్టపోతారని ఆమె పేర్కొన్నారు చట్టాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో ఎలా నేర్చుకోవాలో అన్నా అంశంపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి ,ఎంఈఓ కేశవరెడ్డి, సూపర్వైజర్ సులోచన, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల చదువులో సరస్వతి

**- బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్**

**- బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై అవగాహన సదస్సు**

**-బాలికలకు ఆకర్షణీయమైన బహుమతులను పంపిణీ చేసిన బిజెపి అధ్యక్షులు**

**పాములపాడు జనవరి 24 రిపబ్లిక్ న్యూస్:-** ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మీ - చదువులో సరస్వతి.. ఆదరించడంలో అన్నపూర్ణాదేవి అని బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ అన్నారు. మండల కేంద్రమైన పాములపాడులోని, ఎంపీయూపీఎస్ ఉర్దూ పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో "జాతీయ బాలికా దినోత్సవం" ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాయపాటి మురళీ మోహన్, హెచ్ఎం బద్రునిసా బేగం, ఉపాధ్యాయులు ఎస్.నిజాముద్దీన్, తదితర టీచర్లతో కలిసి ఉర్దూ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఆకర్షణీయమైన బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళీమోహన్, ఎంపీయుపి ఉర్దూ స్కూల్ హెచ్ఎం బద్రునిసా బేగం, ఉపాధ్యాయులు ఎస్.నిజాముద్దీన్, తదితర ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణపై అవగాహన కల్పించడానికి బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల, అంశాలపై అవగాహన కల్పించడానికి 2008 నుంచి ఏటా జనవరి-24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలపై ఇప్పటికి వివక్ష ఉందన్నారు. వారిని చదువులో, ఉద్యోగంలో, పెళ్లిలో వెనక్కి లాగే వారు ఇంకా ఉన్నారు. ముఖ్యంగా, లింగ వివక్ష, బాల్య వివాహాలు వంటి సమస్యలను పరిష్కరించడానికి, బాలికలకు అవసరమైన మద్దతు ఇవ్వడం ఈ రోజుని



జరుపుకునే ప్రధాన ఉద్దేశ్యం. కుటుంబాలు, సమాజం, దేశాన్ని నిర్మించడంలో ఆడపిల్లలు ముఖ్యమన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రభుత్వంతో పాటు, పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల గోపాల కృష్ణ, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

# కర్నూలులో గంజాయి వినియోగం వెలుగులోకి- 7 మంది అరెస్ట్

## 250 గ్రాముల గంజాయి స్వాధీనం రెండు మోటార్ సైకిళ్లు సీజ్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 24)**
కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మత్తుపదార్థాల నియంత్రణపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవిస్తున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.
రెవెన్యూ సిబ్బంది ద్వారా అందిన సమాచారం మేరకు, 87 బృందావన్ నగర్, 88 నిర్మల్ నగర్ సచివాలయాల సమీపంలో ఉన్న ఒక పాడుబడిన గదిలో గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడి నిర్వహించారు. దాడి సమయంలో ఏడుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు.వారి వద్ద నుంచి 250 గ్రాముల గంజాయి, గంజాయి సేవించేందుకు ఉపయోగించిన బాటిల్‌ను



పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి దాచేందుకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లను సీజ్ చేశారు.అరెస్టైన వారిలో గంజాయి సరఫరా చేసిన కొత్తపేటకు చెందిన దుర్గా ప్రసాద్‌తో పాటు, గంజాయి సేవిస్తున్న గురు రాఘవేంద్ర నగర్‌కు చెందిన బి. కుమార్, ఎన్ఆర్ పేటకు చెందిన గౌతమ్, బంగారుపేటకు చెందిన సత్య ప్రణవ్, జోహారాపురానికి చెందిన హర్షవర్ధన్, విఆర్ కాలనీకి చెందిన సాయి కృష్ణ, రాఘవేంద్ర నగర్‌కు చెందిన సాయికుమార్ ఉన్నారు.
అరెస్టు చేసిన ఏడుగురిని ఈరోజు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.
ఈ సందర్భంగా కర్నూలు నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహా మాట్లాడుతూ, గంజాయి సరఫరా మూలాలపై లోతైన విచారణ చేపడుతున్నామని, మత్తుపదార్థాలపై ఎలాంటి సహనం చూపబోమని హెచ్చరించారు.
ఈ దాడిలో సీఐ విక్రమ సింహా తో పాటు ఎస్సై గోపినాథ్, ఏఎస్సై రామ మునయ్య, క్రైమ్ పార్టీ పోలీసులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎంపీపీ

## మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛరథం ప్రారంభం



**బండి ఆత్మకూరు, జనవరి 24,( రిపబ్లిక్ న్యూస్):-** ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. స్వచ్ఛరతాన్ని శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి మండల ప్రత్యేక అధికారిఅయినటువంటి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, ఎంపీడీవో గాయత్రి, ఎంఈఓ మోహన్ రెడ్డి,ఏపీవో వసుధ, ఐసిడిఎస్ రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తంలతో కలిసి జెండా ఊపి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, టిడిపి మాజీ మండలాధ్యక్షులు నందిపాటి నరసింహారెడ్డి, సంత జూటూరు సింగిల్ విండో చైర్మన్ సాయిబాబా రెడ్డి, ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత, స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టిందన్నారు. ఇళ్లలో ఉన్న పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, పుస్తకాలు, పేపర్లు వంటి వస్తువులను తీసుకొని స్వచ్ఛరథం వద్ద ఇంటికి అవసరమైన సరుకులు పంపిణీ చేస్తారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం ప్రజలు చేసుకోవాలని టిడిపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాగాల రమణ, ఓంకారం మాజీ చైర్మన్ చింతకుంట్ల శ్రీనివాసరెడ్డి, పార్నపల్లి మురళీధర్ రెడ్డి, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఆవులు మృతి.









**ఓబులవారిపల్లి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం జెడ్ హెచ్ డి సి సెకండ్ కాలనీ గ్రామానికి వెల్లే దారిలో రైల్వే క్రాస్ వద్ద ప్రమాదవశాత్తు శనివారం రైల్వే క్రాస్ దాటుతూ రైలు ఢీకొనడంతో 10 ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి, వివరాల్లోకి వెళితే సెకండ్ కాలనీ,టీకంపల్లి వెళ్లే రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక ప్రజలు తెలిపారు ఈ ఆవులు గాదెల,నూకనపల్లి,రెడ్డిపల్లి గ్రామాలకు చెందినవిగ అనుమానిస్తున్నారు,ఆవులు మేత మేసేందుకు ఆవుల మంద రోడ్డు ట్రాక్ వెంబడి వెళు తుండగా రైల్వే రోడ్డు దాటే సమయంలో ఒకసారిగారేణిగుంట సైడు నుండి కడప వైపు వెళు తున్న రైలు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది ఏది ఏమైనా ఆవులు మృతి చెందడం చూసి పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా పశువులు యజమానులు దగ్గరుండి మేత మేపుకోవాలని వాటి సంరక్షణ చూసుకోవాలని పలువురు రైతులు సూచిస్తున్నారు, ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఆశ్చర్యానికి గురవుతుందని పలువురు అంటున్నారు

# ప్రజలకు సేవ చేయాల్సింది పోయి మంత్రి అండదండలతో మైనింగ్ మాఫియా చేసిన

## నాయకుల వైపు ఉంటారా ప్రజలు ప్రజాసేవలో ఉన్న నాయకుల వైపు ఉంటారా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారిన మున్సిపల్ ప్రజల తీర్పు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 24( రిపబ్లిక్ న్యూస్ )**
ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో నేనంటే నేను అని చెప్పుకుంటున్న నాయకులు ప్రజా సేవలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన నాయకులు మంత్రి అండతో పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా మైనింగ్ మాఫియా చేసిన నాయకుల వైపు ఉంటారా ప్రజలు లేక ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల కోసం పనిచేసిన నాయకుల వైపు ఉంటారని పెద్ద ప్రశ్నార్థకంగా మారిన ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ ప్రజల ముందు ఉన్న పెద్ద సమస్యగా దానికి మరి ప్రజలు ఇచ్చే తీర్పు ఎవరు వైపు ఉంటుంది అనేది వేచి చూడాల్సి ఉంది

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

## - అరవ శ్రీధర్.







**ఓబులవారిపల్లి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం ఓబులవారిపల్లెలో ని మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది, మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు చీరల నాగమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది,ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్,రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, రాష్ట్ర ఖాదీ పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి పాల్గొనడం జరిగినది, కేకే చౌదరి మాట్లాడుతూ మండలంలో వైద్య ఆరోగ్యం వ్యవసాయం త్రాగునీరు పరిశుద్ధ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనితీరును అడిగి తెలుసుకున్నారు తగు సూచనలు వారికి చేయడం జరిగినది ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వద్దని ముందు చూపుతో ప్రజా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు గ్రామాలలో మౌలిక వసతులు త్రాగునీరు పారిశుధ్యం వీధిలైట్లు డ్రైనేజీ వంటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి విజయ రావు ఎంపీపీ చీర్ల నాగమ్మ,మండల ఉపాధ్యక్షురాలు, మండల రెవెన్యూ అధికారి మల్లికార్జున రెడ్డి, ఓబులవారిపల్లె సచివాలయ సెక్రెటరీ బాలసుబ్రమణ్యం, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మీప్రసాద్, కమతం నాగరాజు,సుబ్రహ్మణ్యం నాయుడు,,ప్రేమ్ కుమార్,శివయ్య నాయుడు,రాజగోపాల్ రెడ్డి ఎర్రబాబు,మధుసూదన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,కుమార్ రెడ్డి, సచివాలయ సెక్రటరీలు,ఎంపీటీసీలు, సర్పంచులు పలు శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది,

# గణతంత్ర దినోత్సవం నేపథ్యంలో కర్నూలు రైల్వే స్టేషన్‌మరియు బస్టాండు ల లోముమ్మర తనిఖీలు

## డాగ్ స్క్వాడ్‌తో పార్శిల్ కార్యాలయం, ప్లాట్‌ఫారాలు, విస్తృత తనిఖీలు







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 24)**
గణతంత్ర దినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకుని కర్నూలు రైల్వే స్టేషన్‌లో బస్టాండు ల లో పోలీసులు ఆకస్మికంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం డాగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి పలు చోట్ల సోదాలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా కర్నూలు రైల్వే స్టేషన్‌లోని రైల్వే పార్శిల్ కార్యాలయం, వెయిటింగ్ హాళ్లు, ప్లాట్‌ఫారాలు, అలాగే రైళ్లలో ప్రయాణికుల బ్యాగులను సవివరంగా పరిశీలించారు. కర్నూలు ఆర్ టి సి బస్టాండ్ లో ఎటువంటి అసాంఘిక ఘటనలు జరగకుండా , అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ముందస్తుగా తనిఖీలు నిర్వహించామన్నారు ఎటువంటి అనుమానాస్పద వస్తువులు లేదా అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలుగా ఈ తనిఖీలు నిర్వహించారు.కర్నూలు టూ టౌన్ సీఐ నాగరాజారావు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజారావు మాట్లాడుతూ, రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని తెలిపారు. అసాంఘిక శక్తులను అణచివేసేందుకు ఇలాంటి ముందస్తు చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలోకర్నూలు డీస్పీ తో పాటు కర్నూలు పట్టణ సిఐలు విక్రమ సింహా, చంద్రబాబు నాయుడు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై అవగాహన కార్యక్రమం

## ఏ.క్యాంపులో స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రారంభం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 24)**
స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో జీరో గ్యాప్ శానిటేషన్ అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ శనివారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఓపెన్ డిఫెకేషన్ పూర్తిగా నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతి ఇంటిలో తప్పనిసరిగా మరుగుదొడ్డి వినియోగం చేయాల్సిన అవసరంపై ప్రజలకు వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా శానిటేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కమిషనర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు శాస్త్రీయ విధానంలోనే నిర్వహించాలని తెలిపారు. ఫీకల్ స్లడ్జ్‌ను బహిరంగ ప్రదేశాల్లో, కాలువల్లో లేదా జలవనరుల్లో పడేయడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఫీకల్ స్లడ్జ్ సేకరణ, తరలింపు, శుద్ధి ప్రక్రియలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరగాలని పేర్కొన్నారు.
అలాగే డ్రెయిన్లు, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనులు పూర్తిగా మెకానైజ్డ్ విధానంలోనే నిర్వహించాలని, ప్రమాదకర పారిశుధ్య పనుల్లో మానవీయంగా దిగడం పూర్తిగా నిషేధమని తెలిపారు. భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.
ప్రజా మరుగుదొడ్లు, పాఠశాలలు, మార్కెట్లు, బస్టాండ్లలో ఉన్న మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, వాటిలో నీటి సరఫరా, లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రజలు మరుగుదొడ్లను సక్రమంగా వినియోగిస్తూ జీరో గ్యాప్ శానిటేషన్ లక్ష్య సాధనలో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# గుంటూరులో వ్యభిచార గృహంపై పోలీసుల దాడి.. ఆరుగురి అరెస్ట్

గుంటూరు **జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):**
గుంటూరు పట్టాభిపురంలో ఓ వ్యభిచార ముఠా గుట్టును టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. ఓ ఇంట్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి, మొత్తం ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.



పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పండరీపురం 5వ లైనులో కొంతకాలంగా ఆర్గనైజ్డ్ వ్యభిచారం జరుగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందింది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది స్థానిక పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆ ఇంటిపై మెరుపు దాడి చేశారు.ఈ దాడుల్లో ఒక నిర్వాహకుడు, ఇద్దరు విటులతో పాటు ముగ్గురు మహిళలను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,960 నగదు, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఆరుగురిని తదుపరి విచారణ, చట్టపరమైన చర్యల నిమిత్తం పట్టాభిపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జెండా ఊపి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన సాయి వికాస్ రెడ్డి.



**ఓబులవారిపల్లి జనవరి 24 రిపబ్లిక్ న్యూస్.**



మండల కేంద్రం రైల్వే కోడూరులో స్వచ్ఛ రథం మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో శనివారం రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు అనంతరం ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంటింటా ఉత్పత్తి అయ్యే పొడి చెత్తను స్వచ్ఛ రథం ద్వారా సేకరించి, పునర్వినియోగానికి పంపడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఈ రోజు నుంచి రైల్వే కోడూరు పట్టణంలోని అన్ని ప్రాంతాలకు స్వచ్ఛ రథం సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.స్వచ్ఛ రథం ద్వారా ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, మందు బాటిళ్లు, స్టీల్ వస్తువులు, అల్యూమినియం తదితర పొడి చెత్తను మీ వీధిలోకి వచ్చిన స్వచ్ఛ రథంలో వేయవచ్చని తెలియజేశారు, చెత్తను అందజేసిన వారికి అవసరమైన సరుకులు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత పెరగాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ముక్కా సాయి వికాస్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్



**జనవరి 24**భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమెతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఇరుపక్షాల సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.ఢిల్లీ విమానాశ్రయంలో ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాలైన భారత్, ఈయూల మధ్య పరస్పర విశ్వాసం, భాగస్వామ్య విలువలతో బంధం బలపడుతోందని భారత విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఎక్స్ లో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఈయూ విదేశాంగ విధాన చీఫ్ కజా కల్లాస్ కూడా ఢిల్లీకి వచ్చారు.ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఈయూ నేతల పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈయూ దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. బలమైన భారత్–ఈయూ భాగస్వామ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని, సరఫరా గొలుసులను పటిష్టం చేయగలదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు వస్తున్న ఈయూ నేతలు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్–ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య వాణిజ్యం, భద్రత, సాంకేతికత వంటి అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో పాటు భారత్–ఈయూ బిజినెస్ ఫోరమ్‌ను కూడా నిర్వహించనున్నారు.

# అన్న క్యాంటీన్లలో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలి

## పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 24)**

అన్న క్యాంటీన్ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించడంతో పాటు క్యాంటీన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

శనివారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి, భోజనం నాణ్యత, రుచి, పరిమాణం, సర్వింగ్ విధానం తదితర అంశాలపై ఆరా తీశారు.

భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, భోజనం బాగుందని తెలిపారు. అనంతరం భోజనం చేస్తున్న వారిని ఎక్కడి నుంచి వచ్చారు, భోజనం ఎలా ఉంది, పరిమాణం సరిపోతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన ప్రజలు అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనం రుచికరంగా ఉండటంతో పాటు నాణ్యత కూడా బాగుందని కలెక్టర్‌కు తెలిపారు.

ప్రతి ఒక్కరికీ తగినంత భోజనం అందేలా చూసుకోవాలని, భోజనం విషయంలో ఎవరూ ఇబ్బందులు పడకూడదని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రోజుకు ఎన్ని టోకెన్లు ఇస్తున్నారని ప్రశ్నించగా, మధ్యాహ్న భోజన సమయంలో సుమారు 750 టోకెన్లు అందిస్తున్నట్లు సిబ్బంది వివరించారు.



అలాగే క్యాంటీన్ పరిసరాలు, భోజనం చేసే ప్రాంగణం, సర్వింగ్ ప్రాంతాలు పూర్తిగా శుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఆయన, భోజన తయారీ నుంచి సర్వింగ్ వరకు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు.

# ఐఎంఏ మహిళా వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం

## నవజీవన్ బధిరుల పాఠశాల బాలికలకు క్రీడా పరికరాల పంపిణీ

**నంద్యాల బ్యూరో, జనవరి 24,(రిపబ్లిక్ న్యూస్):**శనివారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సంయుక్త నిర్వహణలో స్థానిక అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న నవజీవన్ బధిరుల ప్రత్యేక పాఠశాలలో ఉన్న బాలికలకు పదివేల రూపాయల క్రీడా పరికరాలు మహిళా వైద్యులు అందజేశారు.నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ మర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ బాలికల ఆరోగ్య, సామాజిక సంరక్షణ కోసం నంద్యాల

ఐ ఎం ఏ మహిళా వైద్య విభాగం ద్వారా వివిధ పాఠశాలలలో బాలికలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ లపై, ఋతు స్రావ శుభ్రత,యుక్త వయసులో వచ్చే మార్పులపై వచ్చే మార్పులు, సామాజిక మాధ్యమాల వలన కలిగే ప్రయోజనాలు,దుష్పరిణామాలు, పౌష్టికాహారం గురించి వివరించడానికి సదస్సులను



తరచూ నిర్వహిస్తున్నామని అన్నారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ బాలికలను చదువు లో, క్రీడలలో,సాంస్కృతిక కళలలో ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు. నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలకు సహకారం కొనసాగిస్తామన్నారు.ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ వైద్యులు నవజీవన్ పాఠశాలకు, గోపవరం మానసిక పాఠశాలకు ప్రతి ఏటా వివిధ రూపాలలో సహకరిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బధిర బాలికలు తమకు వినిపించక పోయినప్పటికీ పాట లో వస్తున్న సంగీతానికి అనుగుణంగా, వారి నాట్య గురువు చూపించే సంకేత భాష సహకారంతో లయబద్ధంగా చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆశ్చర్యపరిచాయి.ఈ కార్యక్రమంలో నవజీవన్ పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ,నంద్యాల మహిళా వైద్య విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ నర్మద,డాక్టర్ కల్పన, నవజీవన్ ప్రత్యేక పాఠశాల కరస్పాండెంట్ జాన్ మేరీ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, భాస్కర్, పాఠశాల బాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల కల సహకారం అయింది

**గుంతకల్ జనవరి 24 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం ధర్మవరం గేట్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం వారి సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్ జనసేన పార్టీ ఇంచార్జ్ వాసగిరి మణికంఠ ముందుగా ఎమ్మెల్యే కి గుంతకల్లు పట్టణ వాసులు టపాసులు పేల్చి శాలువా కప్పి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే భూమి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ ధర్మవరం గేట్ వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నా దృష్టికి తీసుకురావడంతో నేను వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన గుంతకల్లు పట్టణానికి భూమి సేకరణ మరియు పైపులైన్ మార్చుటకు అలాగే ధర్మవరం గేట్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి 8 కోట్లు రూపాయలు మన గుంతకల్లు పట్టణానికి మంజూరు చేయడం జరిగినది అని తెలియజేశారు

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతకుముందు ఎంతోమంది



ఎమ్మెల్యే లు వచ్చారు వెళ్లారు కానీ ప్రజల రవాణా కు ఇబ్బంది గా వున్న ధర్మవరం గేట్ గురించి ఎవరు పట్టించుకోలేదు ఆరోజే మేము మాటిచ్చాము కచ్చితంగా అండర్ బ్రిడ్జ్ తీసుకొని వచ్చి ట్రాఫిక్ సమస్యలు తీరుస్తామని అన్న విదంగానే ఈరోజు అండర్ బ్రిడ్జ నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషం అని తెలిపారు..

జనసేన పార్టీ ఇంచార్జ్ వాసగిరి మణికంఠమాట్లాడుతూ దశాబ్దాల కళ గుంతకల్ పట్టణములో ప్రతి ఒక్క పౌరుని నిరీక్షణని ఎన్నో సంవత్సరాలుగా ధర్మవరం గేట్ బ్రిడ్జి లేదా అండర్ గ్రౌండ్ ఎంతోమంది వస్తున్నారు ప్రయత్నం చేశారు కానీ చేయలేకపోయారు ఎలక్షన్ ముందు చెప్పిన మాట ప్రకారం ధర్మవరం గేట్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి భూమి పూజ చేయడం చాలా సంతోషకరం గుంతకల్ నియోజకవర్గం లోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం ఎన్నో సంవత్సరాలుగా నోచుకోని అభివృద్ధిని అప్పటి శ్రీకృష్ణదేవరాయలు నిర్మిస్తే పునర్నిర్మాణం మన గుమ్మనూరు జయరాం పునర్నిర్మానం చేశాడు నియోజకవర్గ అభివృద్ధికి 18 నెలలోనే నియోజకవర్గానికి 1000 కోట్లు పైగా తెచ్చాం మనీ తెలియజేశారు

గుంతకల్లు పట్టణ వాసులు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణ ప్రజల 50 సంవత్సరాల కళా సహకారం చేసినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి గుంతకల్లు పట్టణ వాసులందరూ కృతజ్ఞతలు ఈ సభముఖంగా తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మరియు గుంతకల్లు పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గుంతకల్లు పట్టణ వాసు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజల సొమ్ముతోనే దావోస్ పర్యటన

## రెడ్ బుక్ రాజ్యాంగం వల్ల శాంతిభద్రతలు క్షీణించాయి -మా ఇష్టం అంటే ... పక్కా లెక్క తేలుస్తాం

## శింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్ డిమాండ్ -ప్రతిపక్ష నాయకులపై కక్ష పూరితంగా పోలీసు చర్యలు

## రాష్ట్ర డిజిపి, జిల్లా ఎస్పీలకు విజ్ఞప్తి సూచనలు



**అనంతపురం ప్రతినిధి, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):**

చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటనలో భాగంగా ఖర్చు చేసింది ప్రజల సొమ్మనని వాటికి లెక్క చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని శింగనమల సమన్వయకర్త సాకే శైలజ నాథ్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం 1.00 గంటలకు వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సమన్వయకర్త శైలజనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉందని అప్పు చేసి పప్పు కూడు తిన్నామనే చందంగా మీరు విమానాల్లో తిరిగేటివన్నీ చూస్తున్నారని వాటి లెక్కలు బయటపెట్టాలన్నారు. 15 సార్లు దావోస్ వెళ్లారని ఎన్ని కోట్లు పెట్టుబడులు తెచ్చారని ఎన్ని విదేశాల నుంచి తెచ్చారని, ఎన్ని గ్రౌండ్ అయ్యాయని ఎంత ఉపాధి ఎన్ని ఉద్యోగాలు వచ్చాయో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. 20 లక్షల కోట్ల ఉద్యోగాలు తెచ్చామని చెబుతున్నారే అబద్ధాలు చెప్పడం మానేయాలన్నారు. పెట్టుబడుల సమీకరణ పరిశ్రమల ఉత్పత్తి కానీ, పారిశ్రామిక రంగం నిర్మాణం గానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మీకంటే చాలా శికరమంత ఎత్తు ఉన్నాడన్న సంగతి గుర్తు చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ వ్యాల్యూని రెడ్బుక్ తో నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నం అని కేకు ముక్కల్లా ఇష్టానుసారం పంచడం తప్ప ఏమీ లేదని ఆ చీకటి ఒప్పందాన్ని కూడా వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బహిర్గతం చేస్తుందని ఎవరైతే కారణమయ్యారో తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మీ అబ్బాయి నారా లోకేష్ మా ఇష్టం 99 పైసలకు గజం భూమి కాదు మొత్తం ఇచ్చేస్తానంటున్నాడు. మీ సొంత పొలాలు, హెరిటేజ్, అమరావతి ప్రాంత భూములు ప్రజలు భూములు ఇవ్వడం అనేది ఈ రాష్ట్రానికి వీరు చేస్తుంది ద్రోహం అని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ఎంత ప్రజాదనాన్ని వృధా చేశారు వాటిని ప్రకటించమని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని శాంతిని భద్రతలపై మీరు ఎప్పుడైనా ఆలోచించారా చంద్రబాబు నాయుడు అని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ డిపార్ట్మెంట్ మీ కంట్రోల్లో ఉంది కానీ ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలు అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది మంది పోలీస్ పోలీసుల వల్ల ఆశ కాదు తప్పుతుందన్నారు. మీరు ఏమైనా ఎమర్జెన్సీ పెట్టి పరిపాలన సాగిస్తున్నారా రాష్ట్రంలో స్వేచ్ఛ లేకుండా పోయిందని జీతం పెంచాలని అడిగే హక్కు లేదని, దుర్మార్గంగా రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా పెట్టుకుని పాత కేసుల్ని తిరగ తోడుతున్నారన్నారు.

### మమత చిన్న బిడ్డతో కలిసి చనిపోయింది

అనంతపురం కళ్యాణదుర్గం రాప్తాడు నియోజకవర్గం ఒకసారి కూర్చుని రివ్యూ చేసుకుంటే కళ్ళు వైర్లు కప్పుతాయని ఎద్దేవా చేశారు. కొన్ని నియోజకవర్గాలు అయితే అర్థం కాని పరిస్థితి ఉందనే పోలీసులు ఎమ్మెల్యేలు ఉన్నారా లేదా అన్నది దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు చెప్పినట్లే పోలీసులు నడుచుకుంటున్నారని చురకలంటించారు. వివిధ ప్రాంతాలలో పోలీసులు పంచాయతీలు చేస్తూ.... కూటమి నాయకుల కనుసన్నల్లోనే పోలీసు తీరు ఉందని తెలిపారు. అయితే ఇసుక, మట్టి, కేసులు, భూములు, ఆక్రమణ అన్యాయాలు ఉందో లేదో చూపిస్తా బహిరంగంగా పోలీసులు రావాలని కోరారు.కళ్యాణదుర్గంలో గొల్ల మమత దుప్పటి పంచాయతీ చేశారని చిన్న బిడ్డతో కలిసి ఆ అమ్మాయి చనిపోయిందని ఆవేదన వ్యక్తం పరిచారు. అందులో భాగంగా గొల్ల మమత రోజు పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం వల్లే చనిపోయిందన్నారు. అయితే పోలీసులు కేసు పెట్టకుండా పంచాయితీ చేసి మూసేశారన్నారు. తాడిపత్రి నియోజకవర్గం ఎల్లనూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి వల్ల పై అతి దారుణంగా కొట్టారని అయితే కుట్టించుకున్న వారిపైనే కేసులు బనాయించి కక్ష సాధింపు సాధిస్తున్నారన్నారు. కొద్దిమంది పోలీసులు వల్ల రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురంలో అయితే మరి దారుణంగా ఏర్పడిందని అవలేదని వ్యక్తం చేశారు. ఇంటికి తాళం వేసి వెళ్ళిపోతే ఆ ఇల్లు మాదేనని అంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఎగ్జిబిషన్ వాళ్లు డబ్బులు ఇవ్వకుంటే మీ కథ చూస్తామని బెదిరింపులకు దిగుతూ రౌడీయిజం చేస్తూ వైన్ షాప్ లను కాల్ చేసిన పరిస్థితి నగరంలో ఏర్పడిందని అయితే నగరంలో దండుపాల్యం బ్యాచ్ తిరుగుతుంటే ఒక్కరే ఒక్కడినే అరెస్టు చేశారని చేసిన వ్యక్తిని ఇంతవరకు పోలీసులు చూపించలేదని చులకలెంటించారు. అంతలో భాగంగా నగరంలో భూ ఆక్రమణలు, బలహీనుల ఆస్తులను లాక్కోవడం, బెదిరించడం ఇది మా ప్రభుత్వం మంటూ నృత్యమైపోతున్న మానవ హక్కులకు డిస్టర్బ్ అవుతున్న సోషల్ హార్మోనికి తార్కానంగా భావిస్తున్నామన్నారు.

# నంద్యాలలో ట్రాఫిక్ నియంత్రణపై

# మంత్రి ఫరూక్ ప్రత్యేక దృష్టి



**రూ.3 కోట్లతో చామకాల్వ పై బ్రిడ్జి నిర్మాణం -ఎన్ కే రోడ్డు -ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం**

**శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి**

**వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చర్యలు**

**నంద్యాల క్రైం, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తులో ట్రాఫిక్ రద్దీని శాశ్వత ప్రాతిపదికన నియంత్రించేందుకు వీలుగా స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చర్యలు చేపట్టారు. పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న లో –లెవెల్ బ్రిడ్జి వద్ద వరదల సమయంలో రాకపోకలు బంద్ కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్జీవో కాలనీకి శ్రీనివాస నగర్ – నూనెపల్లె (ఎన్ కే రోడ్డు ) నుంచి రాకపోకల అనుసంధానం చేస్తే ట్రాఫిక్ నియంత్రణకు మార్గం సుగుమం అవుతుందని మంత్రి ఫరూక్ దూరదృష్టి తో ఆలోచించి సంబంధిత అధికారుల చేత ప్రతిపాదన చేయించి, ఆ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో ప్రతిపాదించిన అంశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీనివాస్ నగర్ – నూనెపల్లె ప్రధాన రహదారి( ఎన్ కే రోడ్డు )లోని కేసీ కెనాల్ కార్యాలయం ఎదురుగా శ్రీరామ థియేటర్ – అప్సర బార్ భవనం మధ్య ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామ కాల్వ పై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి ( డి ఎల్ ఆర్ బి) నిర్మాణం కోసం రూ.3.075 కోట్లు( మూడు కోట్ల, 7 లక్షల 50 వేలు) మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

**డి ఎల్ ఆర్ బి నిర్మాణం**

నంద్యాల పట్టణంలోని శ్రీరామ థియేటర్ వెనుక వైపు చామకాలువపై 2.5 కి. మీ వద్ద డబుల్ లైన్ రోడ్డు



బ్రిడ్జి(డి ఎల్ ఆర్ బి ) నిర్మాణంతో ఎన్జీవో కాలనీకి నేరుగా రాకపోకల అనుసంధానం ఏర్పడుతుంది. ప్రస్తుతం శ్రీనివాస్ నగర్ - నూనెపల్లె ప్రధాన రహదారిలో నుంచి ఎన్జీవో కాలనీకి రెండు మార్గాల ద్వారా రాకపోకలు జరుగుతున్నాయి. ఇందులో ఒకటి టేక్కే ఏటీఎం సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల మీదుగా దూరదర్శన్ కేంద్రం రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు జరుగుతున్నాయి. రెండవది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ వైపు రాకపోకలు జరుగుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రోడ్డులో నుంచి ఎన్జీవో కాలనీకి వెళ్లేందుకు ట్రాఫిక్ విపరీతంగా ఉంటుంది. భారీ వర్షాల సమయంలో చామకాల్వకు ఎగువ నుంచి వరద పోటెత్తితే రామకృష్ణ డిగ్రీ కళాశాల



సమీపంలో ఉన్న లో– లెవెల్ బ్రిడ్జి పైనుంచి నీరు ప్రవహిస్తుంది. ఆ సమయంలో ఎస్బిఐ కాలనీ నుంచి ఎన్జీవో కాలనీకి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి.వర్షాకాలంలో వచ్చే ఇబ్బందులు తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురురోడ్డు నుంచి ఎన్జీవో కాలనీ కి వెళ్లే మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఫరూక్ ప్రత్యేకంగా దృష్టి సారించి డిఎల్ ఆర్ బి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరామ థియేటర్– అప్సర బార్ మధ్య ప్రస్తుతం ఉన్న అప్రోచ్ రోడ్డు లో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం పూర్తి అయితే మెయిన్ రోడ్డు నుంచి ఎన్జీవో కాలనీకి నేరుగా అనుసంధానం ఏర్పడుతుంది. దీంతో ఎన్జీవో కాలనీ, పొన్నాపురం కాలనీ మీదుగా విజయ డెయిరీ వరకు వెళ్లేందుకు నేరుగా రాకపోకలకు శాశ్వతంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుసంధానం ఏర్పడుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు అవకాశం ఏర్పడుతుందని అధికార వర్గాల స్పష్టం చేస్తున్నాయి. మరో పక్క భారీ వర్షాల సమయంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న చామకాల్వ లో –లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రభావంతో ఎన్జీవో కాలనీకి రాకపోకలు నిలిచి పోవడం సమస్యకు శాశ్వతంగా చెక్ పడుతుంది. శ్రీరామ థియేటర్ వెనుక డి ఎల్ ఆర్ బి నిర్మాణంతో వరదతో రాకపోకలు బంద్ అన్నమాట భవిష్యత్తులో వినపడదు. శ్రీరామ థియేటర్– అప్సర బార్ మధ్య ఉన్న రోడ్డులో చామకాల్వ పై డి ఎల్ ఆర్ బి నిర్మాణం, అటువైపు నుంచి ప్రస్తుతం ఉన్న మెటల్ రోడ్డును భవిష్యత్తులో బీటీ లేదా సిసి రోడ్డు గా మార్చేందుకు కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నారు. దీంతో నంద్యాల పట్టణంలో అత్యంత కీలకమైన ప్రాంతంగా ఉన్న ఎన్జీవో ప్రాంతానికి నేరుగా అనుసంధానం ఏర్పడి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు ట్రాఫిక్ రద్దీ సమస్య పరిష్కారం అవుతుంది.

**నంద్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- మంత్రి ఫరూక్**

నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అంతర్గత రహదారుల అనుసంధానం పై ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఇందులో భాగంగానే ఎన్జీవో కాలనీకి అనుసంధానం కోసం ప్రస్తుతం ఉన్న రెండు మార్గాల్లో ఉన్న రద్దీని దృష్టిలో పెట్టుకొని, మూడవ మార్గంను అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందించాము. శ్రీరామ థియేటర్ వెనుక చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మిస్తే వరదల సమయంలో రాకపోకల బంద్ సమస్య పరిష్కారం, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు రోడ్డు నుంచి ట్రాఫిక్ రద్దీ కూడా నియంత్రించబడుతుంది. శ్రీనివాస నగర్ – నూనెపల్లె ప్రధాన రహదారి నుంచి డిఎల్ ఆర్ బి మీదుగా నేరుగా ఎన్జీవో కాలనీకి వెళ్లి రావచ్చు. చామకాల్వ 2.5 కి. మీ వద్ద డిఎల్ ఆర్ బి నిర్మాణానికి రూ. 3 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించడం జరిగింది. తదుపరి చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణం పూర్తి చేస్తాం. శాశ్వత ప్రాతిపదికన నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

**నిర్మాణ పనులు ప్రారంభిస్తాం..**

**కేసీ కెనాల్ ఇంజనీర్లు**

చామకాల్వపై డి ఎల్ ఆర్ బి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని కేసీ కెనాల్ డీఈ రవికుమార్,ఏఈ అబ్దుల్ మునాఫ్ వెల్లడించారు. ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రెండు మూడు రోజుల వ్యవధిలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు కార్యచరణ అమలు చేయబోతున్నట్లు డిఈ, ఏఈలు తెలిపారు

## మహానందీశ్వరుని సన్నిధిలో ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి పూజలు



**మహానంది, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి కె. శ్రీనివాస రెడ్డి దంపతులకు శనివారం పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకొని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో జడ్జీ దంపతులకు శేష వస్త్రాంతో అభిషేక మండపంలో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహానంది రెవెన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం తాత్కాలిక రద్దు

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** జనవరి 26వ తేది సోమవారం భారత గణతంత్ర దినోత్సవం సంధర్భంగా “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమంను “ రద్దు చేస్తున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ “ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక“ కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని,వచ్చే సోమవారం( ఫిబ్రవరి 2వ తేది) నుండి జిల్లా పోలీసు కార్యాలయంలో “పోలీసు పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం” యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## 28 నుంచి నంద్యాల జిల్లాలో బీజేపీ కీలక సమావేశాలు.

**నంద్యాల జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):**

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇంచార్జి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి రాయలసీమ పర్యటనలో భాగంగా ఈనెల 28 నుంచి 30 వరకు నంద్యాల జిల్లాలో అసెంబ్లీ స్థాయి సమావేశాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల షెడ్యూల్ ఇలా ఉంది.ఈనెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు ఆళ్లగడ్డ అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు నంద్యాల అసెంబ్లీ సమావేశం జరుగుతాయి.29వ తేదీన ఉదయం 10.30 గంటలకు బనగానపల్లె అసెంబ్లీ, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు డోన్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు.30వ తేదీన ఉదయం 10.30 గంటలకు నందికొట్కూరు అసెంబ్లీ సమావేశం, అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీశైలం అసెంబ్లీ సమావేశం ఆత్మకూరు పట్టణంలో జరుగనున్నట్లు తెలిపారు.ఈ సమావేశాలకు ఆయా అసెంబ్లీ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు వంద శాతం హాజరు కావాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపునిచ్చారు. అలాగే క్రియాశీలక సభ్యులు, సీనియర్ నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు.సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరూ పార్టీ కండువా ధరించి రావాలని, మండల అధ్యక్షులు తమ మండల కమిటీ సభ్యులతో వెంటనే సంప్రదించి సమావేశాల వివరాలు తెలియజేయాలని కోరారు.ఈ ప్రకటనపై బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె చంద్రశేఖర్, ఏ శివకృష్ణ యాదవ్, ఒంటెద్దు బండి కిరణ్ లు సంయుక్తంగా తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను పరిశీలించిన నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**





**నంద్యాల క్రైం, జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణలో భాగంగా శనివారం కొరకు పోలీస్ కవాతును నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ మంజునాథ్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. ముందుగా పెరేడ్ కమాండర్ జిల్లా ఎస్పీకి గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలన కొరకు ఆహ్వానించగా, ఎస్పీ పరేడ్ కవాతు పరిశీలన వాహనంలో పర్యటించి కవాతులో ఉన్న బలగాలను పరిశీలించి తిరిగి వేదిక వద్దక చేరుకొనగా, అనంతరం అతిధిగారి ప్రసంగం ముగిసిన అనంతరం ద్వితీయ పరేడ్ కమాండర్ పరేడ్ మార్చింగ్ నిర్వహించారు. ఆద్యంతం సాగిన ఈ కవాతు రిహార్సల్స్‌లో పోలీస్ అధికారులు, ఏఆర్ పోలీసులు, సివిల్ పోలీసులు,హోంగార్డ్స్ సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు, పోలీస్ బ్యాండ్ వారి ప్రదర్శన కన్నుల పండుగగా ఉందని రేపు (సోమవారం) గణతంత్ర దినోత్సవ వేడుకలలో నిర్వహించు కవాతు ఇంకా అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు తెలియజేశారు. అనంతరం పోలీసు జాగిలాలు “హాని, మార్షల్ “ గ్రౌండ్ నందు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకొని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్ బాబు, ఆర్ఎస్ఐలు ఉమామహేశ్వర రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా అవగాహన

**జిల్లా పోలీస్ అధికారులు - రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**





**నంద్యాల క్రైం, జనవరి24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్న కర్నూల్ రేంజ్ డీఐజీ ప్రవీణ్ ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సూచనలతో ప్రతి శనివారం “రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు” నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టణ/గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రాంతాలలో, కూడళ్లలో ప్రజలతో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుంది. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు వాహనాలకు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను సరుకులను రవాణా చేయరాదు. మోటార్ సైకిల్లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com


# రాయికల్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో కొనసాగుతున్న జంతు గణన...




**రాయికల్ పట్టణం జనవరి 24( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరిగే శాకాహార,మాంసాహార అడవి జంతువుల గణన ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ 2026 లో భాగంగా జనవరి 20 నుండి 25 వరకు జంతు గణన చేస్తున్నట్లు ఎఫ్ ఆర్ ఓ భూమేష్ ఒక ప్రకటనలో తెలిపారుశాకాహార జంతు గణన 20 నుండి 22 వ తేదీ వరకు మాంసాహార జంతు గణన 23 నుండి 25 వరకు ప్రతిరోజు 5 కిమీ. ఉదయం నుండి సాయంత్రం వరకు రోజుకి రెండు సార్లు జంతువు యొక్క పాదముద్రలు చెట్లకు వాటియొక్క గోర్ల గుర్తుల ఆదారంగా లెక్కిస్తారని తెలిపారుజంతువులపాదముద్రలు,మలం,చెట్లకు గీరిన గుర్తుల ఆధారంగా లెక్కింపు చేసి చెట్లు,గడ్డి జాతులు,ఔషద మొక్కల వివరాలు ప్రత్యేక యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారుఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా ఫారెస్ట్ పరిధి రాయికల్ రేంజ్ లోని 15 బిట్స్ లలో చింతలూరు సెక్షన్ పరిధిలోని 3 బీట్స్ లలో రేంజ్ ఆఫీసర్ భూమేష్,సెక్షన్ ఆఫీసర్ విజయ్ కుమార్,బీట్ ఆఫీసర్ రత్నాకర్, చంద్రశేఖర్,బేస్ క్యాంప్ సిబ్బంది సుంగు,మల్లేశం,లక్ష్మణ్ మరియు వాలంటీర్ రమేష్ ఆధ్వర్యంలో జంతు గణన జరుగుతుందని అన్నారు.

# జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత. పాఠశాలల హెచ్ఎంలకు ఆదేశాలు**




**జగిత్యాల జిల్లా జనవరి 24( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లాలో పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాలకు సంబంధించి మంజూరైన నిధులు ఆయా పనులకు ఖర్చు చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని హెచ్ఎం లను ఆదేశించారు. కలెక్టరేట్లో జరిగిన పీఎం శ్రీ క్రింద ఎంపికైన 20 పాఠశాల కు సంబంధించిన హెచ్ఎం లతో అదనపు కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత మాట్లాడుతూ:పి ఎం శ్రీ క్రింద ఎంపికైన పాఠశాలకు మొదట మంజూరైన నిధులను ఆయా పనులకు సకాలంలో ఖర్చు చేసి పనులను నాణ్యతగా పూర్తి చేయాలని సూచించారు ఈ పనులు పూర్తి చేస్తే వెంటనే మరో విడత నిధులు వచ్చే అవకాశం ఉందని అందువల్ల మంజూరైన పనులను తొందరగా పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారుఈ కార్యక్రమంలో డిఈఓ రాము డి టి ఓ సోఫియా సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ నుండీ నాందేడ్ కు ధర్మ జగరానా సమితి హిందూ మహాసమ్మేళనంకు.



**రాయికల్ పట్టణం జనవరి 24( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ నుండి ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో నాందేడ్ లో జరుగు హిందూ మహా సమ్మేళనం, సిక్కుల తొమ్మిదవ గురువైన గురుతేగ్ బహదూర్ 350 వ సంస్మరణ దినోత్సవంకు రాయికల్ నుండి హిందూ బంధువులు అధిక సంఖ్యలో బయలుదేరి నాందేడ్ కు వెళ్ళినారుఇలాంటి హిందూ సమ్మేళనాలు హిందువులను సంఘటితం పరిచేందుకు దోహదపడతాయని హిందూ ప్రముఖులు అన్నారు ఈ కార్యక్రమంలో మోహన్ జి. తిరుకోవెల సురేందర్, బొంగోని భూమా గౌడ్, కాయితి గంగాధర్, మూగల మారుతి, లక్ష్మీనారాయణ, రామకృష్ణ హిందూ బంధువులు పాల్గొన్నారు

# రాయికల్ స్మశాన వాటిక నుండి దొంగ చాటుగా మొరం తలలించుట



**రాయికల్ పట్టణం జనవరి 24( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా మండల కేంద్రం రాయికల్ స్మశాన వాటిక లో నిర్మించిన స్నానాల గదిలో గోడను అంటుకొని మొరమును పూర్తిగా తీసేశారు ఆ మొరం తీయడం వల్ల గొడ కూలిపోయే ప్రమాదం ఉంది ఈ విషయంలో గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయంలో పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోక అట్టి మొరమును స్థానిక కాంట్రాక్టర్లతో కుమ్మకై మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని ఇష్టానుసారం అక్కడ ఉన్న మొరము పూర్తిగా తరలించారు ఇప్పుడు అక్కడ గొడాల పరిస్థితి ఏంది ఈ విషయంలో మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా అక్కడ లైటింగ్ ఏర్పాటు చేసి అక్కడి నుండి మొరమును తరలించకుండా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు

# మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ వర్గపోరు?

**గాంధీభవన్ సాక్షిగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య మాటల యుద్ధం**








**జగిత్యాల జిల్లా జనవరి24 ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలోమున్సిపల్ ఎన్నికలపై సీరియస్ ఫోకస్ పెట్టింది అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవడమే టార్గెట్‌గా పావులు కదుపుతోంది. పార్లమెంట్ నియోజకవ ర్గాల వారీగా ఎన్నికల బాధ్యతలను ప్రకటించింది పార్టీ. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న 15 పార్లమెంట్ నియోజకవర్గాలకు 15 మంది మంత్రులను ఇంచా ర్జ్‌లను నియమించారు సీఎం రేవంత్ రెడ్డి, నియోజకవర్గాల వారీగా మంత్రులు సన్నాహక సమావేశాలు పెట్టాలని సూచించారుఅయితే ఇంచార్జ్ మంత్రుల కు అక్కడే అసలు ట్విస్ట్ మొదలైంది. అధికార పార్టీ తరఫున పోటీ కోసం తీవ్రస్థాయిలో పోటీ ఉందని మంత్రుల దృష్టికి వచ్చిందికొత్త, పాత కాంగ్రెస్ నేతలు టికెట్ల కోసం వర్గాలుగా విడిపోయి పోటీ పడుతు న్నారుఈ క్రమంలోనే గాంధీభవన్‌లో జరిగిన నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం రసాభాసాగా మారిందిఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వర్సెస్ మాజీ మంత్రి జీవన్‌రెడ్డి,మధ్య ఇప్పటికే ఉప్పు నిప్పుల ఉన్న వ్యవహారం కాస్త..సన్నాహక సమావేశం సాక్షిగా మరోసారి దుమారం రేగింది.ఏకంగా సంజయ్ ఉన్న మీటింగ్‌కు తాను హాజరుకాబోనని సమావేశం నుంచి బయటికి వచ్చి రచ్చ చేశారు మాజీమంత్రి జీవన్‌రెడ్డి ఈ పరిస్థితుల్లో అభ్యర్థుల ఎంపిక మంత్రులకు పెద్ద సవాల్‌గా మారింది. పోటీ చేయనున్న ప్రతి స్థానానికి ఆరుగురు పేర్లతో లిస్ట్ రెడీ చేయాలని మంత్రులను పీసీసీ చీఫ్, సీఎం ఆదేశించారు అయితే ఒక్కో స్థానం నుంచి ఇరవై మందికిపైగా ఆశావహులు ఉండటంతో తలలు పట్టుకుంటున్నారు నేతలు.మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే వర్గం, ఎంపీ వర్గం, డీసీసీ అధ్యక్షుడి వర్గం, పీసీసీ వర్గం, ఇంచార్జ్ మంత్రి వర్గం, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి వర్గం అంటూ డజన్ల మంది ఆశావహులు టికెట్ రేసులో ఉన్నారుఇక ఫిరాయింపు ఎమ్మెల్యే లు ఉన్న నియోజకవర్గాల్లో ఈ సమస్య మరింత ఇబ్బందికరంగా ఉంది. జగిత్యాల, పటాన్ చెరు, గద్వాల్, బాన్సువాడ వంటి చోట్ల ఎవరికి టికెట్ రాకపో యినా మిగతా వర్గాల వాళ్లతో కలిసి,పార్టీ టికెట్ ఇచ్చిన వారికి వ్యతిరేకంగా పనిచేసేలా క్లాషెస్ ఉన్నా యట దీంతో మంత్రులకు కొత్త భయం పట్టుకుంది

**మంత్రులకు సవాల్ గా మారిన మున్సిపల్ ఎన్నికలు**

పంచాయతీ ఎన్నికల్లో తక్కువ స్థానాలు వచ్చిన చోట పార్టీ నేతల తప్పిదాలపై సీఎం రేవంత్ బాధ్యులపై సీరియస్ అయినట్లు సమాచారం దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి మిస్టేక్ జరిగినా తమపై ఎఫెక్ట్ పడుతుందని మంత్రులు ఆందోళన చెందుతున్నారట గతంలో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు లోకల్ పోరులో పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఇద్దరు మంత్రులు మారెప్ప, మాగంటి బాబులు రాజీనామా చేశారు దీంతో ఇప్పుడు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న మంత్రులకు ఈ ఎన్నికలు సవాలు అన్నట్లుగా మారాయట ముఖ్యంగా టిఆర్ఎస్ నుండి వచ్చిన ఎమ్మెల్యేల నియోజకవర్గం వర్గాలలో కాంగ్రెస్ బీఆర్ఎస్ అసమ్మతి నేతల వద్ద మరి ఎక్కువ మరి ఎవరికి సీట్లు వస్తాయో ఏమో అని తలలు గుద్దుకుంటున్న కిందిస్థాయి కాంగ్రెస్ నాయకులు

# నారా లోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



**చిత్తూరు జిల్లా జనవరి 24, (రిపబ్లిక్ న్యూస్):** విద్యాశాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శనివారం బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో రామకుప్పం మండలం మాజీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, రామకుప్పం మండలం అధ్యక్షులు వెంకటరమణ, విజలాపురం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ ఎం జి కుమార్, అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేయడం జరిగింది.

# యువ నాయకుడిగా మీ ముందుకు వస్తున్న

**పట్లోళ్ల శ్రీనివాస్ 16వ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థిగా**

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి24( రిపబ్లిక్ న్యూస్)**

ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడిగా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్యక్రమంలో ముందుండి కార్యక్రమంలో విజయవంతం చేయడంలో కీలక పాత్రగా పోషించి తాను యువతకు స్ఫూర్తిదాయకంగా ముందుకు కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుండి ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయడంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఆందోల్ జోగిపేట 16 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటూ వార్డునుఅభివృద్ధి పరచడం కోసం ఇప్పటికే తన సొంత డబ్బులతో మంచినీటి సమస్య తీర్చడం కోసం రెండు బోర్లు వేయించడం జరిగింది అదే కాదు ఇకముందు ఏ సమస్య వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి తీర్చడంలో ముందు ఉంటానని వార్డు ప్రజలందరూ పెద్ద మనసుతో అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నన్ను గెలిపించి బాధ్యతను పెడతారని ఆశిస్తూ మీ పట్లోళ్ల శ్రీనివాస్ 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



# పుణ్యక్షేత్రమా?లేక మద్యం బాబుల అడ్డానా?

**- భక్తుల మనోభావాలతో చెలగాటం! - పవిత్రతను కాలరాస్తున్న చెత్తాచెదారం!**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24 ప్రజా రిపబ్లిక్ న్యూస్:**

హత్నూర. మండలం, కొన్యాల గ్రామంలో, బీరప్ప స్వామి, ఆలయ దుస్థితి,సమజంలో నైతిక విలువలు ఎంతలా దిగజారుతున్నాయో చెప్పడానికి ఈ దృశ్యాలే నిదర్శనం భక్తి భావంతో పులకించాల్సిన ఆధ్యాత్మిక క్షేత్రాలు, నేడు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారుతున్నాయి. దైవం కొలువైన చోట దౌర్భాగ్యపు పనులు చేస్తూ, కొంతమంది మూర్ఖులు ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు.మద్యం మత్తులో మనుషులు.. మంటగలుస్తున్న మర్యాద!

ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన చెట్ల కింద మద్యం బాటిళ్లు పెట్టి, విందులు ఆరగిస్తూ హల్ చల్ చేస్తున్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు ఈ దృశ్యాలను చూసి తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పవిత్రమైన నేలపై మద్యం చిందిస్తూ, ఆ ప్రాంతాన్ని ఒక బార్‌లా మార్చేయడం స్థానికులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది.

**పరిశుభ్రత గాలికి.. వ్యాధులకు దారి!**

ప్లాస్టిక్ వ్యర్థాలు, చిరిగిపోయిన కవర్లు మరియు కుప్పలు



తెప్పలుగా పడి ఉన్న చెత్తతో ఆ ప్రాంతం ఒక డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. గాలికి కొట్టుకొచ్చే దుర్వాసనతో భక్తులు ముక్కులు మూసుకుని దర్శనానికి వెళ్లాల్సి వస్తోంది. పగిలిన సీసాల ముక్కలు చిన్నారుల కాళ్లకు గుచ్చుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు.అధికారుల మౌనం.. అసాంఘిక శక్తులకు వరం!

ఇంత జరుగుతున్నా ఆలయ కమిటీ గానీ, స్థానిక యంత్రాంగం గానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ కనీసం “మద్యం సేవించడం నేరం“ అనే బోర్డు కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. చెత్త చెదారం డంపింగ్ యాడ్ లో వేయకుండా పక్కనే ఉన్న నంది రేణీ కుంటలో, వేయడం ఆపేసి,

ఇప్పటికైనా గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులు స్పందించాలి. తక్షణమే ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించి, నిరంతరం నిఘా ఉంచాలి. అపవిత్రం చేసే వారిపై కఠినమైన జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో భక్తుల ఆగ్రహం పెను ఉప్పెనలా మారే అవకాశం ఉంది. అని.కొన్యాల గ్రామ, స్థానికులు, ప్రజలు మరియు,భక్తులు పేర్కొన్నారు